సాక్షి 24|7
సంగారెడ్డి
గురువారం 24-8-2017


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్

పండుగలకు పటిష్ట

బందోబస్తు

★ ప్రశాంతంగా జరుపుకోవాలి
★ పోలీసులకు సహకరించాలి
★ ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

2లో

కాళేశ్వరం కావాలి

స్వాగతించిన జిల్లా ప్రజానీకం

★ మరిన్ని మండలాలకు విస్తరించాలని వినతి
★ ఎపిట్రీ సర్వే తీరుపై కాంగ్రెస్ అభ్యంతరాలు
★ విపక్షాల తీరు సరికాదన్న టీఆర్ఎస్ శ్రేణులు
★ 20 టీఎంసీలు ఇవ్వాలని సీపీఎం డిమాండ్
★ ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

జిల్లాకు గోదావరి జలాల తరలింపునకు ఉద్దేశించిన 'కాళేశ్వరం' ప్రాజెక్టుపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. వెనుకబడిన సంగారెడ్డి జిల్లాకు కాళేశ్వరం ద్వారా సాగు, తాగునీటిని అందించాలని వివిధ వర్గాలు విజ్ఞప్తి చేశాయి. జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్, జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోని జిల్లాస్థాయి కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. నారాయణఖేడ్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాలకు చెందిన వారు హాజరయ్యారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫరిదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి, సంగారెడ్డి : అభివృద్ధి పరంగా వెనుకబడిన సంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలు అందించేలా 'కాళేశ్వరం' ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని జిల్లావాసులు కోరారు. నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ద్వారా చేపట్టే జిల్లాలో జరిగే కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం బుధవారం నారాయణఖేడ్‌లో పర్యావరణ ప్రభావంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. వివిధ వర్గాలు, పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు ప్రాజెక్టు చేపట్టడంపై తమ వాదనలు వినిపించారు. సంగారెడ్డి జిల్లా ప్రత్యేకించి నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వలసల నివారణకు ప్రాజెక్టు అత్యావశ్యకమనే అభిప్రాయం వ్యక్తమైంది. బోరుబావులు తవ్వి అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఆత్మహత్యల

- మిగతా 10లో▸

జీవనోపాధి మెరుగు

“వెనుబడిన జిల్లాలో ఉపాధి, వ్యవసాయ రంగాల్లో అనేక సమస్యలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు, మత్స్య సంపద ద్వారా మరింత మందికి ఉపాధి లభిస్తుంది. పారిశ్రామిక అభివృద్ధితో పాటు సాగునీటి ద్వారా గ్రామాలు పునరుజ్జీవం చెందుతాయి. జీవనోపాధి పెరిగి, బంగారు తెలంగాణ సాధనకు బాటలు పడుతాయి.



- బీబీ పాటిల్, ఎంపీ, జహీరాబాద్

అంగన్‌వాడీల్లో తనిఖీ

✤ కేంద్రాలను సందర్శించిన ఐసీడీఎస్ పీడీ
✤ రికార్డులను పరిశీలించిన మోతి
✤ పనితీరు మెరుగుపడాలని సూచన

సాక్షి ఎఫెక్ట్

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని హోతి(కె) గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ మోతి తనిఖీ చేశారు. ఈనెల 22న 'సాక్షి'లో ప్రచురితమైన కథనాలకు స్పందించిన ఆమె బుధవారం అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించారు. హోతి(కె) సుభాష్‌గంజ్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన పిల్లలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీల

- మిగతా 2లో▸


అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలతో మాట్లాడుతున్న మోతి

కలకలం

❖ సంచలనం రేపిన శివంపేట ఘటన
❖ స్థానికంగా చర్చనీయాంశం
❖ దాడికి పాల్పడ్డవారిపై 'నిర్భయ' కేసు
❖ జోగిపేట కోర్టుకు రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్ఐ రాములు

పుల్‌కల్/జోగిపేట (అందోల్): పుల్‌కల్ మండలం శివంపేట వద్ద మంగళవారం రాత్రి బస్సుపై జరిగిన దాడి కలకలం రేపింది. సంగారెడ్డిలోని ఓ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఆ కాలేజీ బస్సులోనే వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి బస్సు సంగారెడ్డి నుంచి చక్రియాల్ వెళ్లి అక్కడ విద్యార్థులను దింపి వెండికోల్ వైపు బయలు దేరింది. ఈ క్రమంలో శివంపేట గ్రామానికి చెంది కొందరు కాలేజీ బస్సును అడ్డగించి అందులో ఉన్న విద్యార్థులపై దాడి చేయడమే కాకుండా విద్యార్థినులపై కెమికల్ పౌడర్ చల్లారు. దీంతో ఇద్దరు విద్యార్థినులు అస్వస్థతకు గురి కాగా ఆస్పత్రిలో చేర్పించారు. కెమికల్ పౌడర్ చల్లడంతో శ్వాసకు సంబంధించిన ఇబ్బందులు తలెత్తాయని, ప్రస్తుతం ప్రమాదం ఏమీ లేదని వైద్యులు తెలిపారు. కాగా ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎక్కడ చూసినా దీనిమీదే చర్చించుకోవడం

- మిగతా 2లో▸

కలకలం

▶మొదటిపేజీ తరువాయి

కనిపించింది.

నిత్యం ఇదే సమస్య..

దాడికి పాల్పడిన పోకిరీలు ప్రతి రోజూ కాలేజీ నుంచి మొదలుకొని శివంపేట వరకు బస్‌వెంట వస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెండికోల్‌కు చెందిన కొందరు విద్యార్థులు వాపోయారు. ఇటీవల ఓ విద్యార్థిని తన సోదరుడి సాయంతో సంగారెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇద్దరిని పట్టుకొని కేసు సైతం నమోదు చేశారన్నారు. ఆ మరుసటి రోజే ఇలా దాడి చేశారంటూ విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. బైక్‌లపై ఉదయం, సాయంత్రం తమను వెంటాడుతూ వేధిస్తున్నారని కన్నీరు పెట్టుకున్నారు.

కెమికల్ పౌడర్ ఎక్కడిది?

బస్సులో వెళ్తున్న విద్యార్థులపై తొమ్మిదిమంది యువకులు దాడి చేయడమే కాకుండా కెమికల్ పౌడర్ చల్లడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వారికి పౌడర్ ఎక్కడ లభించిందనేది తేలాల్సి ఉంది. శివంపేటకు చెందిన ముగ్గురు యువకులతో పాటు గొంగ్లూర్‌కు చెందిన ఇద్దరు, ఫసల్‌వాదీకి చెందిన ఒకరు, సంగారెడ్డికి చెందిన మరో ముగ్గురు యువకులు అమ్మాయిలను వెంబడిస్తున్నట్లు తెలిసింది. నాలుగు రోజుల క్రితం వేధింపుల గురించి ఓ విద్యార్థిని బంధువులు సంగారెడ్డి పోలీసులకు సమాచారం ఇచ్చారని ఈ కారణంగానే ఆ అమ్మాయిపై కక్షగట్టి మంగళవారం రాత్రి కాలేజీ బస్సుపై దాడికి పూనుకున్నట్టు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

తొమ్మిది మందిపై నిర్భయ కేసు

బస్సుపై దాడి చేసిన సంఘటనలో పోలీసులు తొమ్మిది మందిని గుర్తించి అరెస్టు చేసి జోగిపేట మున్సిఫ్ కోర్టుకు రిమాండ్‌కు తరలించారు. వీరిపై 149, 341, 354డీ, 323, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ రాములు తెలి పారు. వీరిలో ఒకరు పరారీలో ఉన్నట్లు చెప్పారు. బుధవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. సంగారెడ్డి నుంచి జోగిపేట వైపు వెళ్తున్న బస్సును (టీఎస్15 యుసీ 2989) శివ్వంపేట, గొంగ్లూర్ ప్రాంతానికి చెందిన వారు వెంకటకిష్టాపూర్ వద్ద అడ్డుకొని బస్సులో ఉన్న విద్యార్థి అమీర్‌పై దాడికి దిగారు. వారి మధ్య మాటామాటా పెరగడంతో డ్రైవర్‌పై, విద్యార్థిపై దాడి చేశారు. అందులో ప్రయాణిస్తున్న విద్యార్థిని షగుప్తా అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో తొమ్మిదిమందిపై కేసు నమోదైనట్లు తెలిపారు. నిందితులంతా మైనర్‌లే కావడం విశేషం. సంగారెడ్డి ఎస్వీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితుల్లో ఆరుగురు ఇంటర్ విద్యార్థులు కాగా ఒకరు ఐటీఐ, మరో ఇద్దరు బీరు కంపెనీలో పనిచేసుకునే వారిగా గుర్తించినట్లు వివరించారు.

పండుగలకు పటిష్ట బందోబస్తు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

- ప్రశాంతంగా జరుపుకోవాలి
- పోలీసులకు సహకరించాలి
- అనుమానితులపై సమాచారమివ్వండి
- శాంతి సమావేశంలో ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి క్రైం: వినాకయ చవితి, బక్రీద్ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. సంగారెడ్డిలోని పోలీస్ కల్యాణ మండపంలో బుధవారం సంగారెడ్డి పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సోషల్ మీడియాతో ఒకవైపు లాభం, మరో వైపు నష్టం ఉందన్నారు. కొంతమంది సంఘ విద్రోహులు అసాంఘిక పోస్టులు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పండుగల నేపథ్యంలో జిల్లాలో గట్టి నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. 24 గంటల పాటు పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పటికే జహీరాబాద్, సదాశివపేట, జోగిపేట ప్రాంతాల్లో శాంతి సమావేశాలు నిర్వహించామన్నారు. పీస్ కమిటీలు పండుగల సందర్భంగా ఏర్పాటు చేసుకోవడమే కాదని, సంవత్సరం పొడవునా కొనసాగాలన్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఎలాంటి తారతమ్యం లేకుండా అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. కొంతమంది కావాలని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తారని, అలాంటి వారిపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. వివాదాస్పదులు కాని వారిని ఎంపిక చేసి శాంతి కమిటీలు శాశ్వతంగా ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. పోలీసులు జిల్లావ్యాప్తంగా 24 గంటల పాటు నిద్ర లేకుండా పని చేస్తారని, ఏ చిన్న సమస్య ఉన్నా సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. డీఎస్పీ తిరుపతన్న మాట్లాడుతూ.. చిన్న చిన్న సమస్యలు ఎక్కడికక్కడే పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని, లేనిపక్షంలో పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, ట్రాన్స్ కో డీఈ రమేష్‌చందర్, అగ్నిమాపక అధికారి సాంబమూర్తి, మున్సిపల్ శాఖ డీఈ హనుమంతు నాయక్, సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల్, మత పెద్దలు, వివిధ వినాయక మండపాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో తనిఖీ

▶మొదటిపేజీ తరువాయి

పనితీరు మెరుగుపడాలన్నారు. రికార్డులప్రకారం పిల్లలు సెంటర్‌లో ఉండాలని, గర్భిణులు, బాలింతలకు కేంద్రంలోనే పౌష్టికాహారం అందించాలన్నారు. సెంటర్‌లో వండిన భోజనం మహిళలు ఇంటికి తీసుకెళ్లకుండా టీచర్లు చర్యలు తీసుకోవాలన్నారు. తప్పుడు రికార్డులు చూపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని సీడీపీఓ సుభద్రమ్మను ఆదేశించారు. సూపర్‌వైజర్లు క్రమం తప్పకుండా సెంటర్లను విజిట్ చేయాలన్నారు.

కాలుష్యాన్ని నివారించాలి

పటాన్‌చెరు టౌన్: పర్యావరణ కాలుష్యం –మనకర్తవ్యం పై అవగాహన సదస్సును సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐలా భవనంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల నుంచి వెదజల్లే వాయు కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాలుష్యానికి కారణం అవుతున్న కంపెనీలను వెంటనే తొలగించాలన్నారు. వాటిని జన వాసాలు లేని ప్రాంతానికి తరలించాలన్నారు. ఇస్నాపూర్, పాశం మైలారం పారిశ్రామిక వాడలో పీసీబీ అధికారులు పరిశీలించాలన్నారు. అన్నారంలో 70 శాతం పరిశ్రమలు కాలుష్యాన్ని విడుదల చేస్తున్నా పరిశ్రమల పై చర్యలు తీసుకోవల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో పర్యావరణ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున అందోళలను నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగేశ్వర్, నర్సింహా రెడ్డి,పాండు రంగా రెడ్డి,వెంకరాజం తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనుల్లో అపశ్రుతి

- గోడకూలి వాటర్‌మన్ మృతి
- పెద్ద మాసాన్‌పల్లిలో విషాదం


నర్సయ్య (ఫైల్)

తొగుట(దుబ్బాక): మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో జేసీబీ తొట్టి గోడకు తగలడంతో అది వాటర్ మెన్ పై కూలి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ విశాద ఘటన మండలంలోని పెద్దమాసాన్‌పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత కటుంబం, గ్రామస్తుల కథనం మేరకు వివరాలు... గ్రామానికి చెందిన లింగారెడ్డిపల్లి (మెట్టు) నర్సయ్య (75) గ్రామంలో వాటర్ మెన్‌గా 15 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుంచి మెయిన్ రోడ్డు వరకు పైప్‌లైన్ వేసేందుకు జేసీబీ కాల్వ తీస్తుండగా నర్సయ్య ముందు నడుస్తూ డ్రైవర్‌కు సూచనలు చేస్తున్నాడు. కొద్ది దూరం వెళ్లాక ఆయన గోడ పక్కన నిలుచున్నాడు. కాల్వ తవ్వుతున్న క్రమంలో జేసీబీ తొట్టి గోడకు తగిలింది. దీంతో గోడ నర్సయ్యపై పడిపోయింది. వెంటనే గ్రామస్తులు నర్సయ్యను బయటకు తీసి కాపాడినప్పటికీ నర్సయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం నర్సయ్యను చికిత్స కోసం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ఆస్పత్రికి తరలిస్తుండగా నర్సయ్య మార్గమధ్యంలోనే మృతిచెందాడు. మృతుడికి భార్య బాలవ్వ, ముగ్గురు కుమార్తెలున్నారు. గ్రామస్తులతో ఆప్యాయతతో మెదిలే వాటర్‌మెన్ నర్సయ్య మరణంతో గ్రామంలో విశాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కటుంబాన్ని సర్పంచ్ రాజాగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్లారెడ్డి, ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షుడు మైపాల్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.


నర్సయ్య మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

బైక్ నుంచి రూ.లక్ష చోరీ

చేర్యాల(సిద్దిపేట): మోటార్ సైకిల్ నుంచి లక్ష రూపాయలు చోరీ అయిన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ లక్ష్మణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు మండలం బైరాన్‌పల్లికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు చల్లా లక్ష్మారెడ్డి ఎస్‌బీఐ అంగడి బజారు శాఖలో తన ఖాతా నుంచి రూ.లక్ష డ్రా చేసుకుని వెళుతున్న క్రమంలో స్థానిక పాత బస్టాండ్ సమీపంలో మోటార్ సైకిల్ స్టాండ్ వేసి తెలిసినవారితో మాట్లాడాడు. తిరిగి వెళ్లేందుకు బైక్ తీయగా అందులో నుంచి డబ్బులు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. చోరీకి సంబంధించి లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పట్టపగలే బంగారం అపహరణ

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కుందనవానిపల్లి గ్రామంలో పట్టపగలే దొంగలు పడ్డారు. మీ బంగారానికి అంటుకున్న దుమ్ము, ధూలిని నీళ్లతో శుభ్రంగా కడుగుతామని గ్రామానికి చెందిన అన్నాడీ మల్లవ్వ ఇంట్లో గుర్తు తెలియని ఇద్దరు యువకులు చొరబడి ఐదు తులలా బంగారాన్ని ఎత్తుకెళ్లిన సంఘనట చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు గ్రామంలో సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో తిరిగితే తమకు సమాచారం అందించాలన్నారు.

పెచ్చులు ఊడిపడి విద్యార్థినులకు గాయాలు



గాయపడిన ఉజ్మా, ఉన్నీసా, తైనియాత్

కోహీర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఘటన


పైకప్పు నుంచి ఊడిపడిన పెచ్చులు, కూలిన తరగతి గది పైకప్పు

కోహీర్(జహీరాబాద్): తరగతి గది పైకప్పు పెచ్చులు పడి ముగ్గరు విద్యార్థినులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల కేంద్రమైన కోహీర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకొంది. మధ్యాహ్నం షిఫ్టు ప్రారంభమైన కొద్ది సేపటికే ఇంగ్లిషు మీడియం తొమ్మిదో తరగతి గది పైకప్పు పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడ్డాయి. తరగతిలో ఉపాధ్యాయుల రాకకోసం ఎదురు చూస్తున్న ఉజ్మా, తైనియత్, సానియాస్రాపై పెచ్చులు పడ్డాయి. ఉజ్మాకు తలపై, తైనియత్, సానియాస్రాల కాళ్లపై గాయాలయ్యాయి. వెంటనే విషయం తెలుకొన్న స్థానికులు గాయపడ్డ ముగ్గరు విద్యార్థినులను ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం విద్యార్థినులను ఇళ్లకు పంపించారు. తరగతి గదిలో పెచ్చులు ఊడిపడడం పట్ల విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెచ్చులు పడితే పెను ప్రమాదమే జరిగేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోహీర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 568 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గదులు శిథిలం కావడంతో గత సంవత్సరమే 6 తరగతి గదులను కూల్చివేసి కొత్తగా రెండతస్తులుగా 6 కొత్త తరగతి గదులను నిర్మిస్తున్నారు. దాదాపు అన్ని తరగతి గదులు శిథిలమైనప్పటికీ పాఠశాల పూర్తిగా మూత పడుతుందన్న ఉద్దేశంతో కొంత మెరుగ్గా ఉన్న తరగతి గదుల్లో పాఠశాలను కొనసాగిస్తున్నారు. పాఠశాలలో ఉన్న తెలుగు, ఉర్దు, ఇంగ్లిషు మీడియాలు కలిపి మొత్తం 15 తరగతులు ఉండగా ప్రస్తుతం పాఠశాలలో కేవలం 5 గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. గదుల కొరతలో పాఠశాలలో షిఫ్టింగ్ పద్ధతిలో తరగతులను నిర్వహిస్తున్నారు. ఉదయం ఉర్దు మీడియం మధ్యాహ్నం తెలుగు, ఇంగ్లీషు మీడియం తరగతులు బోధిస్తున్నారు. గదిలో పెచ్చులూడి పడి విద్యార్థినులు గాయపడడంతో వెంటనే తరగతి గదికి తాళం వేసి మూసేశారు. మిగతా తరగతి గదుల్లో కూర్చోవడానికి విద్యార్థులు భయపడుతున్నారు. వెంటనే ప్రత్యామ్నాయ వసతి సౌకర్యాలు కల్పించాలని ఆధికారులను కోరుతున్నారు.

హైదరాబాద్‌కు తరలిస్తున్న పశువుల పట్టివేత

నాచారం గోశాలకు తరలింపు


నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో పోలీసులు పట్టుకున్న పశువులు

నర్సాపూర్: నర్సాపూర్ మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్న పశువులను పట్టుకుని వాహనాలను సీజ్ చేశామని వాటిని నాచారంలోని గోశాలకు తరలించినట్టు స్థానిక సీఐ తిరుపతిరాజు, ఎస్‌ఐ వెంకటరాజాగౌడ్ చెప్పారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీ చేసినట్లు వారు చెప్పారు. వాహనాలలో తరలిస్తున్న పశువులను పట్టుకున్నామన్నారు. కాగా శివ్వంపేట నుంచి నర్సాపూర్ మీదుగా హైదరాబాద్‌కు డీసీఎం, ఆటోలలో పశువులను తరలిస్తుండగా పట్టుకున్నామని వారు చెప్పారు. కాగా దౌల్తాబాద్ నుంచి నర్సాపూర్ మీదుగా హైదరాబాద్‌కు, శ్రీకాకుళం నుంచి హైదరాబాద్‌కు డీసీఎం, ఆటోలలో తరలిస్తున్న పశువులను పట్టుకున్నామన్నారు. ఆయా వాహనాల్లో పట్టుకున్న 58 పశువులను నాచారంలోని గోశాలకు తరలించామని సీఐ,ఎస్‌ఐలు చెప్పారు. కాగా ఆటోలు డీసీఎంల డ్రైవర్లు ఎండీ అసద్, ప్రమోద్‌కుమార్, లక్ష్మన్‌గౌడ్, ఆంజనేయులుతో పాటు ఆయా వాహనాల యజమానులు యాదుల్, హుస్సేన్, జాని, ఉమర్‌లపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. కాగా ఆయా వాహనాల డ్రైవర్లు అసద్, ప్రవీన్‌కుమార్, లక్ష్మన్‌గౌడ్, ఆంజనేయులులతో పాటు, వారి వాహనాలను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

రుక్మాపూర్ తండాలో పశువుల దొంగతనం

ఆలస్యంగా వెలుగు చూసిన వైనం


తాళ్లను చూపుతున్న బాధితుడు నారాయణ

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రుక్మాపూర్ తండాలో పశువులు దొంగతనం అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన నారాయణ ఈ నెల 19న తన ఎడ్లను బయట కొట్టంలో కట్టేసి ఇంట్లో పడుకున్నాడు. రాత్రి 3 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు బయట కట్టేసిన ఎడ్ల తాళ్లను కోసి తీసుకుపోయారు. నిద్రలోంచి మేలుకొన్న నారాయణ పశువుల వద్దకు రాగా అక్కడ పశువులు లేకపోగా తాళ్లు కోసేసి ఉన్నాయి. సమీప ప్రాంతంలో గాలిస్తుండగా ఒక ఎద్దు పరిగెత్తుకుంటూ వచ్చింది. దానిని అక్కడ కట్టేసి మిగతా రెండు ఎడ్ల కోసం వెతికినా లాభం లేకపోయిం ది. తండా సమీపం లో చెక్ డ్యాం వద్ద వాహనం గుర్తులు, పశువుల తాళ్లు కనిపి ంచాయి. పశువులను డీసీఎం లో ఎక్కించుకొని వెళ్లి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదీన ఉదయం హద్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

పాముకాటుతో చిన్నారి మృతి


మృతి చెందిన బాలిక

కంగ్టి(నారాయణఖేడ్): ఇంటి ఆవరణలో ఆడుతూ పాడుతు ఉల్లాసంగా ఉన్న సమయంలో ఒకేసారి విషాదం చోటు చేసుకుంది. పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే పాము కాటుకు గురై 5 ఏళ్ల చిన్నారి భాగ్యశ్రీ మృతి చెందిన సంఘటన అందరినీ కలచివేసింది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం బోర్గి గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటలకు చోటుచేసుకొంది. పాము కరిచినట్లు బాలిక ఇంట్లో తెలపడంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం కంగ్టి ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తల్లిదండ్రులు లక్ష్మీబాయి, ధోండిభారావు రోదిస్తూ తెలిపారు. ఇద్దరు కూతుళ్లలో రెండో సంతానమైన భాగ్యశ్రీ స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది.

డ్రంకన్‌డ్రైవ్‌లో 11 మందికి జైలు

సంగారెడ్డి క్రైమ్: మద్యం సేవించి వాహనం నడిపిన 11 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లా వ్యాప్తంగా డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలలో భాగంగా మునిపల్లి, సంగారెడ్డి, రామచంద్రాపురం, ఇంద్రకరణ్, పటాన్‌చెరు పరిధిలో పట్టుబడ్డ 11మందికి సంగారెడ్డి జిల్లా పీడీఎం కోర్ట్ మెజిస్ట్రేట్ మహేష్నాథ్ ఒక్క రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు తెలిపారు.

పటాన్‌చెరులో 5 మందికి..

పటాన్‌చెరు టౌన్: డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడిన 5 మందికి జైలు శిక్ష విధించిన సంఘటన బుధవారం పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలో చొటు చేసుకుంది.ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ నాయుడు, ఎస్‌ఐ వెంకట్ రాజు తెలిపిన వివరాల మేరకు గత శుక్రవారం, ఆదివారం పటాన్‌చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో 5 మంది పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకున్న వారిలో ఇస్నాపూర్‌కు చెందిన రమేష్, రాజు ముత్తంగికి చెందిన గోపికృష్ణ, లక్డారం గ్రామానికి చెందిన యాదయ్య, ఇంద్రేశం గ్రామానికి చెందిన కోటేష్ ఉన్నారు. సంగారెడ్డి జిల్లా కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహేశ్‌నాథ్ ఐదుగురికి ఒక రోజు జైలు శిక్షను విధించినట్లు పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

ఆకతాయికి కౌన్సెలింగ్

సిద్దిపేటఅర్బన్: పట్టణంలో ఖదర్‌పురాలో ఓ బాలిక వెంటపడి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న ఓ యువకుడు బుధవారం షీటీమ్‌కు పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి, పీసీలు రవి, రాజుల ఆధ్వర్యంలో యువకుడిని అదుపులోకి తీసుకొని ఏసీపీ నర్సింహారెడ్డి చేత యువకుడితో పాటు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎలాంటి వారైన మహిళల పట్ల ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
32.0°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు: ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు– 5 ఖాళీ ఉన్నాం

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాం
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాం
ఆర్జిత బ్రహ్మోత్సవం– 200 ఖాళీ ఉన్నాం

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ




కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ సాధరణంగా ఉంది. ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), ఉ.4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం, రాత్రి 7:30 స్వామివారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామివారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన(పవళింపు సేవ).
ఆలయంలో గురువారం గదుల సమాచారం:
రూ.300 గదులు 77 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 32 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి,
ఫోన్:95537 83488.



పాడి-పంట
Padi-Panta

కొనలు తుంచితే కందిలో అధిక దిగుబడి

సంగారెడ్డి మండల వ్యవసాయాధికారి ప్రసాద్

సంగారెడ్డిరూరల్: కంది పంటలో అధిక దిగుబడి కోసం కొనలు తుంచి వేయాలని మండల వ్యవసాయాధికారి ఏవీజీకే ప్రసాద్ రైతులకు సూచించారు. సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో బుధవారం కంది మొక్కల కొనల తుంచే యంత్రం వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. కంది చెట్ల కొనలను సులువుగా తుంచేందుకు యంత్రాన్ని రైతులకు ఉచితంగా ఇస్తున్నామన్నారు. వినియోగించిన తర్వాత యంత్రాన్ని తిరిగి వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. కొనలు తుంచడం వల్ల పక్క నుంచి కొమ్మలు అధికంగా పుట్టుకొచ్చి పూత, కాత బాగా వస్తుందన్నారు. కంది పంట సాగులో రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి చీడ పీడల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, ఆత్మ ఏటీఎం ఆంజనేయులు పాల్గొన్నారు.


యంత్రంపై అవగాహన కల్పిస్తున్న ప్రసాద్

సేంద్రియ విధానంలో ఆధునిక సాగు

రైతులకు అవగాహన కల్పించిన గృహవిజ్ఞాన శాస్త్రవేత్త భార్గవి



ఆధునిక వ్యవసాయాన్ని వివరిస్తున్న శాస్త్రవేత్త భార్గవి


కేవీకేలో కూరగాయల పంటను పరిశీలిస్తున్న రైతులు

జహీరాబాద్: సేంద్రియ విధానం, ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయంపై జహీరాబాద్ సమీపంలోని డీడీఎస్–కేవీకేలో రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం కేవీకేలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నుంచి వచ్చిన 100 మంది రైతులకు గృహవిజ్ఞాన శాస్త్రవేత్త జి.భార్గవి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కేవీకేలో నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాల గురించి తెలిపారు. సస్యరక్షణ విభాగం శాస్త్రవేత బి.శైలజ.. మెట్ట భూముల్లో సాగుపై అవలంభించాల్సిన విధానాలు తెలియజేశారు. చీడ పీడల నివారణ కోసం వాడాల్సిన కషాయాల గురించి తెలిపారు. కేవీకే ఫాం మేనేజర్ శ్రీకాంత్.. మెట్ట భూమిలో ఉండే తేమను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో చెప్పారు. మల్చింగ్ పద్ధతుల గురించి తెలియజేశారు.

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	138	158

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



చవితి ఉత్సవాలకు సిద్ధం







సదాశివపేట: అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణపతి ప్రతిమలు, విగ్రహాలను కొనుగోలు చేస్తున్న దృశ్యం, హత్నూర: దౌల్తాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న మండపం

సదాశివపేట: వినాయక చవితి పండుగన్నా.. విగ్రహాల ఏర్పాటన్నా.. నిమజ్జనమన్నా యువకులకు ఎక్కడలేని ఉత్సాహం వస్తోంది. ఈనెల 25న వినాయక చవితి సందర్భంగా గణపతి నవరాత్రుల్లకు ఇప్పటికే ఉత్సవ కమిటీలు సిద్ధమయ్యాయి. అందుకు తగిన ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. ఇప్పటికే గణనాథులను తాత్కాలిక మండపాల్లో ఉంచారు. పట్టణ పరిధిలోని వివిధ కాలనీలు, గల్లీలు, వాడ వాడల్లో దాదాపు 80 బాల వినాయకులు, 66 గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. పట్టణంలో ఇప్పటి వరకు శాస్త్రి రోడ్డులోని శ్రీరాఘవేంద్రయూత్, ఆత్మకూర్ బేస్‌లోని నవసమాజ్ యూత్ అసోసియేషన్‌ల అధ్వర్యంలో 15 అడుగుల భారీ వినాయక విగ్రహాలను తీసుకువచ్చి మండపాల్లో ఉంచారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాలను నుంచి సదాశివపేటకు తీసుకువచ్చి వినాయక విగ్రహాలను వ్యాపారులు అమ్మకానికి పెట్టారు.రూ. రెండు వేలు మొదలుకొని పది వేల వరకు అందుబాటులో ఉంటాయి. వివిధ రూపాల్లో చూడచక్కటి రూపాల్లో వినాయక విగ్రహాలను వ్యాపారులు విక్రయానికి మార్కెట్‌లో ఉంచారు.

ముమ్మరంగా మండపాల ఏర్పాట్లు

హత్నూర(సంగారెడ్డి):వినాయక చవితి సందర్భంగా మండలంలో వినాయక విగ్రహాలను మండపాల్లో ఉంచేందుకు ఆయా గ్రామాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. హత్నూర, దౌల్తాబాద్, కాసాల, సిరిపుర, చింతల్‌చెరువు, బోర్పట్ల, గుండ్లమాచునూర్ తోపాటు అన్ని గ్రామాల్లో సుమారు వంద విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. తొమ్మిది రోజులపాటు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించనున్నారు.

21 అడుగుల మట్టి మహా గణపతి

సంగారెడ్డి టౌన్ : పట్టణంలోని గంజిమైదాన్ వద్ద శ్రీవివేకానంద యువజన సంఘం వేదికగా స్థానిక మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో 21 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ప్రతిష్ఠ చేయనున్నట్లు యువజన సంఘం సభ్యుడు సుదీప్ తెలిపారు. ఈ మహా విగ్రహాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే వేదిక వద్ద కళాకారులు తయారు చేస్తారు.



సంగారెడ్డి టౌన్: మట్టి గణపతి



మండల పరిధిలోని ఆత్మకూరులో విద్యుత్ స్తంభాలకు ఆన్ ఆఫ్ స్విచ్చులు లేకపోవడంతో పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి.దీంతో భారీగా విద్యుత్ వృథా అవుతూ ప్రజలపై భారం పడుతుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని స్తంభాలకు ఆన్ ఆఫ్ స్విచ్చులు ఏర్పాటు చేయాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

న్యూస్ బాక్స్

'డబుల్' ఇళ్ల కోసం 38 దరఖాస్తులు



గ్రామసభలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

హత్నూర(సంగారెడ్డి):మండలంలోని గుండ్లమాచునూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం గ్రామసభను గురువారం నిర్వహించగా 38 దరఖాస్తులు వచ్చినట్లు వీఆర్‌ఓలు సిద్దిరాంరెడ్డి, కిషన్‌లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులు పరిశీలించి విచారణ చేసి ఇళ్ల మంజూరుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

జంగమయ్యగుట్టలో విశేష పూజలు



సదాశివపేట: శివభక్తులందరు నిత్యం శివనామ స్మరణ చేయడం చాలా మంచి శుభపరిణామమని మల్కెడ్ శ్రీ గురుగంగాధర శివాచార్య మహస్వామి పేర్కొన్నారు, శ్రావణమాస అనుష్టాన సందర్భంగా బుధవారం మండల పరిధిలోని జంగమయ్యగుట్ట కోటిలింగేశ్వర మందిరంలో 101 వీరశైవ మహేశ్వరులకు ఇష్టలింగాలు, లింగపుకాలయలు(వెండివి) స్వామీజీ బహుకరించారు, ఉదయం శ్రీ ఇష్టలింగపూజ, షటస్థల ధ్వజారోహణం, మహా పాదపూజ రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, గురుమత పరంపర విశేషపూజలు నిర్వహించారు, కార్యక్రమంలో శివయోగి శివాచార్యస్వామి, వీరశైవ శివభక్తులు పాల్గొన్నారు,

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ

సంగారెడ్డి క్రైం:జిల్లాలో వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, క్లస్టర్ కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్మికుల పొట్టగొట్టి పెట్టుబడిదారుల కొమ్ము కాస్తుందని విమర్శించారు. పెట్టుబడిదారులకు సబ్సిడీని నిధులు ఇస్తూ కేసీఆర్ కార్మికుల సంక్షేమం ఆలోచించడం లేదన్నారు. కాల పరిమితి ముగిసిన జివోలు 52 రంగాల్లో సవరించడం లేదన్నారు. ఐదేళ్లకొకసారి జీవోలను సవరించి కొత్తవి తేవాలని కేసీఆర్ ఆలోచించడం లేదన్నారు. కనీస వేతనాల సలహా మండలి తీర్మానం చేసి ముఖ్యమంత్రి వద్దకు ఫైల్ పంపి రెండేళ్లు పూర్తి అవుతున్న ఫైల్‌పై సంతకం చేయడం లేదని ఆరోపించారు ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. ఈ నెల 24 సమస్యలపై సంగారెడ్డిలో కేవల్ కిషన్ భవన్‌లో జరిగే సమావేశానికి పెద్ద ఎత్తున కార్మికులకు తరలిరావాలని సూచించారు. సీఐటీయూ నాయకులున్నారు.

వేతనాలు చెల్లించాలి

సంగారెడ్డి టౌన్ : మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి యాదవరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ హనుమంత్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. యాదవరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు , అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికులకు జీతాలు ప్రతినెల అందడం లేదన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతినెల 7లోపు జీతాలు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతమని హెచ్చరించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సమస్యను పరిష్కరిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్‌పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

లోకల్ వాయిస్

మరమ్మతులు చేయాలి



సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని సిద్దాపూర్ కాలనీకి వెళ్లే బీటీ రోడ్డు రెండు సంవత్సరాల నుంచి గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నం. పట్టణంలోని నాగేశ్వర్ కాలనీ నుంచి బగిలికర్ కమలబాయి వెంచర్ వరకు గల రోడ్డు అడుగడుగునా గుంతలు ఏర్పడినందు వల్ల వాహనదారులు పాదచారులకు తిప్పలు తప్పడం లేదు. ప్రజాప్రతినిధులు అధికారులకు తెలిసినప్పటికి రోడ్డుకు మరమ్మతులు చేయించడం లేదు. అధికారులు స్పందించాలి.

–నాగరాజు, సదాశివపేట

మెడికల్ కళాశాల సాధనకు రిలే దీక్షలు

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జగ్గారెడ్డి



మాట్లాడుతున్న జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తానని ఇందులో భాగంగా వచ్చే నెల 10 నుంచి 20వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణం ఐబీ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత ఆరు నెలలుగా మెడికల్ కాలేజ్ ఏర్పాటు డిమాండ్‌తో ఉద్యమిస్తున్నామని, పది రోజుల క్రితం ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటే పోలీసులు అడ్డుకున్నారని ప్రజల నుంచి మెడికల్ కాలేజీ కావాలన్న డిమాండ్ ఉందని ఈ మేరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఆరోగ్యరీత్యా మెడికల్ కాలేజి ప్రతి పేదవాడికి ఉపయోగపడుతుందన్నారు. ఎమర్జెన్సీ కేసులు హైదారాబాద్ లోని గాంధీ ఉస్మానియా ఆస్పత్రికి వెళ్తున్న క్రమంలో ట్రాఫిక్ వద్ద ఎక్కువ సమయం పడుతోందని సంగారెడ్డిలో కాలేజీ ఏర్పాటు అయితే ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఎమర్జెన్సీ వైద్యం 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు. సిద్దిపేటకు మెడికల్ కాలేజి తీసుకొని వెళ్తుంటే అసమర్థుల్లా చూస్తు ఉండిపోయి టీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించలేకపోయారన్నారు. 10 రోజులు జరిగే రిలే నిరాహార దీక్షల కార్యక్రమంలో బాగంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమం చేస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని స్థానిక ఎమ్మెల్యే సద్వినియోగం చేసుకొని ప్రజల అవసరాలను గుర్తించాలన్నారు.

కేంద్ర పథకాలను తప్పదోవ పట్టిస్తున్న కేసీఆర్

బీజేపీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి



మాట్లాడుతున్న జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి

జోగిపేట (అందోలు): కేంద్ర ప్రభుత్వ పథకాలను తప్పుదోవ పట్టిస్తూ తన పథకాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నాడని జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి ఆరోపించారు. ప్రధానిగా నరేంద్రమోదీ బాధ్యతలు స్వీకరించినప్పుడే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ప్రకటించారని, అందులో భాగంగానే రాష్ట్రంలో 24 గంటల పాటు విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. రైతులకు ఇప్పటి వరకు సాయిల్ హెల్త్ కార్డులను అందించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం సరిగ్గా అమలు కాకుండా చూస్తున్నారన్నారు. రుణమాఫీకి సంబంధించి రైతులకు రావలసిన వడ్డీకి ప్రభుత్వం ఇంకా చెల్లించలేదన్నారు. 2019వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సెప్టెంబర్17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వ పరంగానే నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో ఎంఐఎం ఎన్నో ఆకృత్యాలకు పాల్పడుతోందని, అధికార పార్టీ వారి కొమ్ముకాస్తోందని ఆరోపించారు. త్రిబుల్ తలాఖ్‌కు సంబంధించి ఉన్నత న్యాయస్థానం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు ఆర్.ప్రభాకర్‌గౌడ్, అనంతరావు కులకర్ణి, నర్సింహరెడ్డి, శివకుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రభాత్‌కుమార్, పట్టణ బీజేపీఅధ్యక్షుడు ఎర్రారం సతీష్, బీజేవైఎం అధ్యక్షుడు రవికిరణ్, నాయకులు మహేందర్‌రెడ్డి, జైపాల్, రవీందర్, జిల్లా కిసాన్‌మోర్చా నాయకులు వెల్డింగ్ మాణయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్

సంగారెడ్డిక్రైం: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలో సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇతర రాష్ట్రాలలో సంక్షేమబోర్డు ద్వారా కార్మికులకు నెలకు రూ 1000 పింఛన్ ఇస్తున్నారన్నారు. అదేవిధంగా వారి పిల్లలకు కూడా ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాల వరకు చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా భవన కార్మికులకు సంక్షేమ పథకాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాబుమియా, లక్ష్మీ,ఈశ్వరమ్మ, ఆనంద్, అంబికా, మాణెమ్మ, జయప్ప, వజీర్‌బేగ్ పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు టీపీయూఎస్ సంపూర్ణ మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్

కొండాపూర్(సంగారెడ్డి): తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఎస్ఈఏ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు సంపూర్ణ మద్ధతును ప్రకటిస్తున్నట్లు టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ తెలిపారు. సంగారెడ్డిలో గల టీపీయూఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా సబ్‌కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనీ ఎవరు పోరాడినా వారికి టీపీయూఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. తమ సంఘం కూడా నిరంతరం సీపీఎస్ రద్దు గురించి పోరాటం చేస్తామన్నారు.జిల్లా ప్రధానకార్యదర్శి భాస్కర్‌దేశ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ పథకంలో ఉండి చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడ్డాయనీ, కనీసం వారిని ఆదుకునే దిక్కులేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర కార్యదర్శి దత్తాత్రి మాట్లాడుతూ వెంటనే సీపీఎస్ విధానాన్నిరద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, మహేందర్, మల్లప్ప, రవి, కార్యదర్శులు రమేష్, ఓంకారస్వామి, శ్రీనివాస్, సురేష్, డివిజన్ కార్యదర్శులు బస్వరాజ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు పోస్టుమార్టం



చనిపోయిన గొర్రెకు పోస్టుమార్టం నిర్వహిస్తున్న దృశ్యం

జహీరాబాద్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు చనిపోతుండడంతో సంగారెడ్డి పశు వైద్య నిర్ధారణ నిపుణుడు డాక్టర్ కోటి నాగు బుధవారం మొగుడంపల్లి మండలంలోని గౌటిగార్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. మంగళవారం చనిపోయిన ఓ గొర్రెకు పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గొర్రెకాపరులతో సమావేశమై గొర్రెలకు సోకే వ్యాధులు నివారణ మార్గాల గురించి వివరించారు. గొర్రెలకు నట్టల మందు, పీపీఆర్ వాక్సిన్ ఇచ్చినా కొన్ని చనిపోతున్నాయని, పోస్టుమార్టం రిపోర్టు ద్వారా తెలుస్తోందన్నారు. పోస్టుమార్టం ద్వారా సేకరించిన నమూనాలను హైదరాబాద్‌లోని లేబరేటరీకి పంపుతామన్నారు. రిపోర్టు ఆధారంగా గొర్రెలను చికిత్స నిర్వహిస్తామన్నారు. ఆయనతో పాటు మొగుడంపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ పాండ్యన్ ఉన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య

సంగారెడ్డిక్రైం: ఆల్‌కబీర్ పరిశ్రమలో అక్రమంగా తొలగించిన యూనియన్ ప్రధాన కార్యదర్శి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముకుంద్‌రెడ్డిలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలనీ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సుందరయ్యభవన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆల్‌కబీర్ యాజమాన్యం మొండి వైఖరిపై జిల్లా అంతటా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పరిశ్రమ యాజమాన్యం ఇద్దరు కార్మికులను తొలగించిందన్నారు. గుర్తింపు పొందిన యూనియన్ నాయకులను తొలగించడం దుర్మార్గమన్నారు. గత 2 సంవత్సరాల క్రితమే వేతన ఒప్పందం జరిగిందనీ, అప్పటి నుంచి ఏరియర్స్‌ను, గత ఏప్రిల్ నుంచి డీఏ, 2 సంవత్సరాల నుండి బోనస్‌లను కూడా చెల్లించలేదన్నారు.బూట్లు,యూనిఫాం తదితర సమస్యలపై కార్మిక నాయకులు ప్రశ్నించినందుకు విధుల్లోంచి తొలగించడం అన్యాయమన్నారు. యాజమాన్యం మొండి వైఖరి వీడాలనీ, లేని పక్షంలో ఆందోళన చేస్తామనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సమ్మె సదస్సును జయప్రదం చేయండి

సెప్టెంబర్ 19న జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మె జయప్రదం చేయడానికి గురువారం సంగారెడ్డిలోని కేవల్‌కిషన్ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న సదస్సును జయప్రదం చేయాలనీ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కాల పరిమితి ముగిసిన 65 రకాల జీఓలను వెంటనే సవరించాలనీ, కనీస వేతనంగా రూ 18 వేలు చెల్లించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, యూనిఫాం, ప్రమాద బీమా రూ 20 లక్షలు చెల్లించాలనీ, సెలవులు, తదితర చట్ట హక్కులు సాధించేందుకు సెప్టెంబర్ 19న జరిగే సమ్మెను జయప్రదం చేయాలన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలడుగు భాస్కర్ హాజరవుతున్నారన్నారు.

కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.


> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి.. కేసీఆర్ కిట్టుకు స్పందన



జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.

తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు



ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
సంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్‌ఏ మాత్రలు, టీబీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా?

> నమోదైన వ్యాపారులు : 1,95,411
> ఇంకా మారాల్సింది: 5, 639
> అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
> చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
ఆబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411


మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో చిన్నారులకు అవగాహన కలిగిస్తున్న సిబ్బంది

దివ్యాంగ చిన్నారులకు ప్రభుత్వ పునరావాస కేంద్రాలు తోడ్పాటు అందిస్తున్నాయి. పుట్టుకతోనే బుద్ధిమాంద్యం, చెవిటి, మూగ, నడవలేని స్థితిలో ఉన్న చిన్నారులకు ఈ సెంటర్లు చేయూతగా నిలుస్తున్నాయి. మెదక్ జిల్లాలో మెదక్, నర్సాపూర్, కాడిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కేంద్రాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

- దివ్యాంగ చిన్నారులకు ప్రభుత్వం చేయూత
- మెదక్ జిల్లాలో 3 పునరావాస కేంద్రాల్లో చికిత్స పొందుతున్న 345 మంది
- బొమ్మలు, ఆటవస్తువులతో అవగాహన.. కన్నబిడ్డల్లా ఆదరిస్తున్న సిబ్బంది





దివ్యమంత్రం

మెదక్‌రూరల్:

జిల్లాలో మెదక్, నర్సాపూర్, కొడిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మానసిక వికలాంగుల పునరావాస కేంద్రాలకు మొత్తం 345 మంది చిన్నారులు వస్తుంటారు. 0 నుంచి 15 సంవత్సరాల లోపు దివ్యాంగులు ప్రతిరోజు 50 నుంచి 80 మంది ఆయా సెంటర్లలో చికిత్సలు పొందుతున్నారు. వీరిలో చెవిటి, మూగ, బుద్ధిమాంద్యం, పోలియో బాధితులు ఉన్నారు. ఈ కేంద్రాల్లో చిన్నారుల బాధ్యతలు చూసుకోవడానికి సీసీ(కమ్యూనిటీ కో–ఆర్డినేటర్), ఆక్టివిస్ట్, సీఆర్పీ, ఆయా ఉన్నారు. అదేవిధంగా ప్రతి నెల రెండుసార్లు ఒక్కో కేంద్రానికి ఒక ఫిజియోథెరపిస్ట్, స్పెషల్ ఎడ్యుకేషన్ అధికారి సందర్శిస్తుంటారు.

పిల్లల్లో మార్పులు

పుట్టుకతో మాట్లాడలేని వారు, నడవలేని వారు, అవగాహన లేని వారు ఈ కేంద్రాల్లో చికిత్సలు పొందుతున్న తర్వాత మార్పులు కనిపిస్తున్నాయని సిబ్బంది చెబుతున్నారు. దివ్యాంగ చిన్నారులను ఆయా కేంద్రాలకు తీసుకురావాలంటే వారి తల్లిదండ్రులు పనులు మానుకోవాల్సిందే. కానీ, తమ బిడ్డలను సిబ్బంది అక్కున చేర్చుకుంటుండటంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా తమ పిల్లలు బాగుపడుతారనే నమ్మకం వారిలో కలుగుతోంది. ప్రతి రోజు ఉదయం ఈ కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చి.. వెళ్తుంటారు. బుద్ధిమాంద్యం ఉన్న పిల్లలకు బొమ్మలు, చార్ట్‌లు చూపిస్తూ అవగాహన కల్పిస్తున్నారు సిబ్బంది. ఏ మాత్రం అవగాహన లేని పిల్లలకు పెదాల కదలిక ద్వారా ఆకలి, దాహం, కాలకృత్యాలపై అవగాహన పెంపొందదిస్తున్నారు. నడవలేని చిన్నారులకు ఫిజియోథెరపీ, వ్యాయమాలు చేయిస్తూ.. ఆటవస్తువులతో ఆడిస్తున్నారు.


ఓర్పుతో సేవలు

సొంతవాళ్లే భారంగా భావిస్తున్న తరుణంలో ఈ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఓర్పుతో దివ్యాంగ చిన్నారులకు సకల సేవలు చేస్తున్నారు. తల్లిదండ్రులపైనే ఆధారపడిన పిల్లలు వారంతట వారే పనులు చేసుకునేలా తర్ఫీదు ఇస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల నుంచి పిల్లలను తీసుకొచ్చేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటుచేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి కేంద్రంలో సుమారు రూ.4.50 లక్షలతో పరికరాలు, ఆటవస్తువులు, బొమ్మలు, చార్ట్‌లు, ఎల్ఈడీ టీవీలు, వ్యాయామ పరికరాలను అందించింది. ప్రతి 15 రోజులకు జరిగే మనోప్రగతి సమావేశానికి హాజరయ్యేవారికి సిబ్బంది భోజనాలు ఏర్పాటుచేస్తున్నారు.

మధ్యాహ్న భోజనం కోసం వినతి

మానసిక వికలాంగుల పునరావాస కేంద్రాలకు వచ్చే తమ పిల్లలకు ప్రతిరోజు భోజనం లేక అవస్థలు పడుతున్నారని వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తరహాలో తమ పిల్లలకు భోజన వసతి కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరుతున్నారు. మెదక్ కేంద్రంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరగడంతో కొన్ని పరికరాలు, సామగ్రి కాలిపోయాయని, వాటిని తక్షణమే ప్రభుత్వం సమకూర్చాలని తెలిపారు.

మనవరాలు నడుస్తోంది



నా మనవరాలు తన్విశ్రీకి నాలుగేళ్లు. పుటుకతోనే వికలాంగురాలు. నడవడం, మాట్లాడటం రాదు. ఆకలవుతుందని చెప్పే పరిస్థితి కూడా లేదు. తన్విశ్రీ పరిస్థితి చూసి రోజు నా కొడుకు, కోడలు కుమిలిపోయేవారు. కొద్ది రోజులుగా ఇక్కడికి తీసుకొస్తున్నా. కొద్దికొద్దిగా నడుస్తోంది. సైగలతో ఆకలి, దాహం వేస్తుందని చెబుతోంది. – *పాపమ్మ, ఔరంగాబాద్, మెదక్*

బాగవుతుందని నమ్మకం..




నా కొడుకు రాకేశ్‌కు తొమ్మిదేళ్లు. చిన్నప్పుడే నరాల బలహీనతతో ఫిట్స్ వచ్చి కాళ్లు, చేతులు పడిపోయాయి. ఆస్పత్రిలో చూపించడానికి దాదాపు రూ.4 లక్షలకు పైగా ఖర్చు అయ్యింది. అయినా, మంచిగ కాలే. ఇక్కడ ఫిజియోథెరపీ చేస్తున్నా. మంచిగ అనిపిస్తుంది. క్యాలిఫర్ షూస్ ప్రపోజల్ పెట్టినట్టు సిబ్బంది చెప్పారు. – *సంగప్ప, ముద్దాపూర్, పాపన్నపేట*

బొమ్మల ద్వారా అవగాహన

బుద్ధిమాంద్యం పిల్లలకు బొమ్మలు, రంగులు, కూరగాయలు, వాచ్ తదితర వస్తువులు చూపిస్తూ అవగాహన పెంచుతున్నాం. అలాంటి పిల్లలకు చాలా వరకు ఏమీ తెలియదు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మూడు సెంటర్లకు తిరుగుతూ ఉంటాం. పిల్లలతో ఎప్పుడు ఎలా ఉండాలో.. వారికి కావాల్సినవి ఎలా అందించాలో? అనే విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. – *సుభాశ్, స్పెషల్ ఎడ్యుకేషన్ అధికారి*

వ్యాయామంతో మార్పు




పిల్లలకు ఫిజియోథెరపీ చికిత్సల ద్వారా కొంత మార్పు వచ్చింది. ఎలాంటి వ్యాయామాలు చేయిస్తే పిల్లల అవయవాల్లో మార్పులు వస్తాయో వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రతిరోజు వాటిని పాటిస్తే పిల్లలు కొంత మెరుగవుతారు. మెదక్ జిల్లాలో ఉన్న మూడు కేంద్రాల్లో పర్యటిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నాం. – *అన్నారావు, ఫిజియోథెరపిస్ట్*

ఓర్పుతో నేర్పించాలి



ఈ కేంద్రానికి వచ్చే పిల్లలకు ఎంతో ఓర్పుతో అవగాహన కల్పించాలి. ఇక్కడికి వచ్చినప్పుడు పిల్లలకు ఏ విషయం పైనా అవగాహన ఉండదు. అన్ని పనులు హాల్‌లోనే కానిస్తుంటారు. వాళ్లను చూస్తుంటే బాధ కలుగుతుంటుంది. బొమ్మలు, రంగులు, చార్ట్‌లు, ఇతర వస్తువులు చూపిస్తూ అవగాహన కల్పిస్తుంటాం. – *స్వప్న, యాక్టివిస్ట్, మెదక్*

పిల్లలకు భోజన వసతి లేక ఇబ్బందులు



భోజన వసతి లేక ప్రతిరోజు ఇక్కడకు వచ్చే చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్న మాదిరిగానే ఇక్కడి వారికి భోజనం అందిస్తే బాగుంటుంది. – *ఇందిరా, ఏపీఎం, మెదక్*









మెదక్‌లోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో చిన్నారులకు శిక్షణ

ఉపాధి 'కార్న్'ర్


తోపుడు బండిపై స్వీట్ కార్న్ అమ్మకాలు

ఓ వైపు చిరుజల్లులు.. మరోవైపు చల్లటి వాతావరణం.. వేడివేడిగా ఏమైనా తింటే బాగుంటుందని ప్రతిఒక్కరూ అనుకుంటారు. ఇంకేముంది అందరి దృష్టి మొక్కజొన్న కంకుల పైనే! నిప్పులపై కాలుతుండగా వస్తున్న సువాసన.. అందరిని నోరూరించేలా చేస్తున్నాయి. అంతేకాకుండా ఉడకబెట్టిన స్వీట్ కార్న్‌ల టేస్ట్ చెప్పనక్కర్లేదు. ఈనేపథ్యంలో పట్టణంలోని స్వీట్ కార్న్ కేంద్రాల వద్ద జనం భారీగా కనిపిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి స్వీట్ కార్న్ అమ్మకాలతో చాలా మంది ఉపాధి పొందుతున్నారు.

పటాన్‌చెరుటౌన్: పటాన్‌చెరు పట్టణ, మండల ప్రజలు స్వీట్ కార్న్ తినడానికి అమితంగా ఇష్టపడుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పటాన్‌చెరు పట్టణంలో నివాసం ఉంటున్న సుమారు 40 మంది ఉదయం 8 గంటలకు మార్కెట్ రోడ్డు, ఎంజీ రోడ్డు వద్దకు చేరుకుని.. సాయంత్రం 6 గంటల వరకు స్వీట్‌కార్న్ విక్రయిస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఉడకబెట్టిన మొక్కజొన్న కంకులు, కాల్చి అమ్మేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

స్వీట్‌కార్న్‌కు మసాలా

మొక్కజొన్న కండెలు విక్రయిస్తూ జీవనోపాధి పొందేవారు రోజురోజుకు పెరుగుతున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోనే సుమారు 40 మంది వరకు విక్రేతలున్నారు. స్వీట్‌కార్న్‌కు నిమ్మరసం, మిరపపొడి రాస్తుండటంతో రుచి బాగుంటుందని వినియోగదారులు చెబుతున్నారు. ఒక్కో మొక్కజొన్న కంకి రూ.10 నుంచి రూ.15 ఉంటుంది. ఇలా రోజుకు విక్రేతలు ఒక్కొక్కరు రూ.100 నుంచి రూ.150 వరకు ఆర్జిస్తున్నారు.

ఆరోగ్యానికి మంచిది

మొక్కజొన్న పీచు పదార్థం కావడంతో సులువుగా జీర్ణం అవుతుంది. అంతేకాకుండా మొక్కజొన్నలో విటమిన్‌లు పుష్కలంగా ఉంటాయి. ఈక్రమంలో ఆరోగ్యం కోసం.. చల్లని వాతారణాన్ని ఎంజాయ్ చేసేందుకు ప్రజలు స్వీట్‌కార్న్ తినేందుకు ఇష్టపడుతున్నారు.

గ్రీన్ సిటీ.. సిద్దిపేట


రహదారికి ఇరువైపులా పచ్చని చెట్లు

సిద్దిపేటజోన్: సిద్దిపేట పట్టణం పచ్చని పరదా కప్పుకుంటోంది. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు నేడు చెట్లుగా మారాయి. పట్టణ సరిహద్దులోని హైదరాబాద్, కరీంనగర్, మెదక్ ప్రధాన రహదారులకు ఇరువైపులా పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. వర్షాకాలం కావడంతో రంగురంగుల పూల మొక్కలు కనువిందు చేస్తున్నాయి.


పట్టణంలోకి స్వాగతం పలుకుతున్న పచ్చని చెట్లు

మన హాస్టల్.. మన కూరగాయలు

పచ్చదనానికి చిరునామా తిగుల్ ఎస్సీ వసతిగృహం

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్ గ్రామంలోని ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాలు ఉన్నాయి. ఎస్సీ హాస్టలోని మొత్తం 70 మంది విద్యార్థులు ఉంటున్నారు. మూడు దశాబ్దాలుగా ఈ హాస్టల్ కొనసాగుతోంది. 20 ఏళ్ల క్రితం సొంత భవనం నిర్మించారు. హాస్టల్ ఆవరణతో విద్యార్థులు మొక్కలు పెంచుతున్నారు. ఈక్రమంలో హరితహారం మూడు విడతల్లో మొత్తం 140 మొక్కలను నాటారు. ప్రతి మొక్కను ఒక్కో విద్యార్థి దత్తత తీసుకున్నారు. పూలు, పండ్ల మొక్కలు సైతం పెంచుతున్నారు.

ఖాళీ స్థలంలో కూరగాయల సాగు

హాస్టల్ ఆవరణలోని ఖాళీ స్థలంలోని 'మన హాస్టల్.. మన కూరగాయలు' పద్ధతిన కూరగాయలు సాగు చేస్తున్నారు. విద్యార్థులు వినియోగించిన నీళ్లను మొక్కలను పారిస్తున్నారు. రెండేళ్ల క్రితం బెండ, వంకాయ, చిక్కుడు, టమాట, ఆకుకూరలు పండించేవారు. ఈసారి పుంటికూర, పాలకూర, చుక్క కూర సాగు చేశారు. కూరగాయలను విద్యార్థుల భోజనానికి వినియోగిస్తున్నారు.


ఎస్సీ హాస్టల్‌కు స్వాగతం పలుకుతున్న అశోక చెట్లు

వసతిగృహాలంటే ముందుగా సమస్యలే గుర్తుకు వస్తాయి. నీళ్లు, మరుగుదొడ్లు, మూత్రశాలల ఇబ్బందులు.. కనిపించని మెనూ.. ఇలా అన్నీ ఇబ్బందులే. అయితే, ఇందుకు విరుద్ధంగా.. పచ్చదనానికి చిరునామాగా.. మండలంలోని తిగుల్ బాలుర ఎస్సీ వసతి గృహం నిలుస్తోంది. హాస్టల్‌కు వచ్చే వారికి అశోక చెట్లు స్వాగతం పలుకుతాయి. వివిధ రకాల కూరగాయల మొక్కలు దర్శనమిస్తాయి.

ఆదర్శ హాస్టల్‌గా తీర్చిదిద్దుతాం



తిగుల్ ఎస్సీ హాస్టల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. హాస్టల్ ఆవరణలోని పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటాం. అలాగే హరితహారంలో భాగంగా 140 మొక్కలు నాటాం. అంతేకాకుండా విద్యార్థులు చదువులో రాణించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. – *రాజేశం, వార్డెన్*


హాస్టల్ ఆవరణలో పూల మొక్కలు

కాళేశ్వరం కావాలి

▶మొదటిపేజీ తరువాయి

నివారణకు ప్రాజెక్టు ద్వారా నీరు తరలించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ప్రధాన కాలువ ద్వారా ప్రస్తుతం నాలుగు మండలాల పరిధిలో 35వేలకు పైగా ఎకరాలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందన్నారు. నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మనూరు, నాగల్‌గిద్ద, కంగ్టి, సిర్గాపూర్ మండలాలకు ప్రయోజనం కలిగేలా చూడాలని ఆయా మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, రైతులు విజ్ఞప్తి చేశారు. తలాపునే మంజీర నది ఉన్నా సాగునీరుకు నోచుకోవడం లేదని, కాళేశ్వరం ద్వారా నీరు అందించాలని ముక్త కంఠంతో కోరారు.

ప్రాజెక్టుతో వలసలు నివారించండి

గత పాలకుల నిర్లక్ష్యంతో తాగునీరు కూడా దొరకని పరిస్థితి ఉందని, ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రజల దైనందిన జీవితంలో మార్పు వస్తుందనే అభిప్రాయం వ్యక్తమైంది. వర్షాకాలంలోనూ ఉపాధి కోసం వలస వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగూరు ప్రాజెక్టు ద్వారా 40 వేల ఎకరాలకు సాగు నీరు ఇవ్వడంతో వలస వెళ్లిన వారు తిరిగి గ్రామాలకు వస్తున్నారని, కాళేశ్వరంతో అలాంటి పరిస్థితి రావాలని కోరుకుంటున్నామన్నారు. కాంగ్రెస్, టీడీపీ, సీపీఎంకు చెందిన నాయకులు, కార్యకర్తలు కొందరు భిన్న వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లా రూపు రేఖలు మారుతాయనే అంశంతో ఏకీభవిస్తున్నామన్నారు. డీపీఆర్ లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం, ఎపిట్రీ సంస్థ సర్వే లోపాలు, 20 టీఎంసీల నీరు కేటాయింపు తదితర అంశాలను ప్రస్తావించారు. ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ వర్గాలకు చెందిన సుమారు 49మంది అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను క్రోడీకరించి నివేదిక, వీడియో సీడీలను కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, నీటి పారుదల శాఖకు సమర్పిస్తామని పీసీబీ ఈఈ భద్రగిరీష్ 'సాక్షి'కి వెల్లడించారు.



హాజరైన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రైతులు

తప్పులతడకగా 'ఎపిట్రీ' సర్వే



పర్యావరణ అనుమతులు తీసుకున్న తర్వాతే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి. పర్యావరణ ప్రభావ మధింపు నివేదిక తయారీలో అధ్యయన సంస్థ 'ఎపిట్రీ' నిబంధనలు పాటించలేదు. ఏడాది పాటు అధ్యయనం తర్వాతే నివేదిక ఇవ్వాల్సి ఉండగా, నెలన్నర వ్యవధిలో రూపొందించడం విడ్డూరంగా ఉంది. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల్లో అవగాహన కల్పించకుండా, అభిప్రాయ సేకరణ జరపడం సరికాదు.

– పి.సంజీవరెడ్డి, ఎంపీపీ, నారాయణఖేడ్

డీపీఆర్‌ను బయట పెట్టాలి



ప్రాజెక్టు డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును బయట పెట్టిన తర్వాతే ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి. నారాయణఖేడ్ ప్రాంతానికి 20 టీఎంసీల నీటిని తరలించాలి. గ్రామ స్థాయిలో వివిధ వర్గాలకు అవగాహన కల్పించిన తర్వాతే ప్రజాభిప్రాయ సేకరణ జరపాలి. ప్రాజెక్టు మూలంగా భూములు కోల్పోతున్న వారికి 2013 భూ సేకరణ చట్టం నిబంధనలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలి.

– అతిమెల మాణిక్యం, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు

జిల్లాకు వరప్రదాయిని



18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకే కాదు జిల్లాకు కూడా వరప్రదాయిని లాంటిది. అన్నం పెట్టే రైతులు ఇబ్బందులు పడకుండా సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుంది. పర్యావరణ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రాజెక్టు నిర్మాణానికి వీలుగా కేంద్రం వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేస్తే.. స్థానికంగా రైతుల ఆకలిచావులు, ఆత్మహత్యలు ఉండవు.

– చింతా ప్రభాకర్, ఎమ్మెల్యే, సంగారెడ్డి

వలసల నివారణకు మార్గం



నారాయణఖేడ్ నియోజకవర్గంలో పెద్ద ప్రాజెక్టులు లేవు. చెరువులు, కుంటల సంఖ్య కూడా తక్కువ. నియోజకవర్గ పరిధిలో మొత్తంగా ఈ ప్రాజెక్టు ద్వారా 32,020 ఎకరాలకు సాగు నీరు అందుతుంది. రైతులు అప్పుల పాలై హైదరాబాద్‌కు వలస వెళ్లకుండా ఈ ప్రాజెక్టుతో పంటలు పండించుకునే వీలుంటుంది.

– ఎం.భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే, నారాయణఖేడ్

★ కాళేశ్వరం ప్రాజెక్టుతో నారాయణఖేడ్ ముఖ చిత్రం మారుతుంది. అందోలు, సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజవర్గాలకు ప్రయోజనం చేకూరుతుంది. గతంలో వెనుకబాటు తనానికి చిరునామాగా ఉన్న సంగారెడ్డి జిల్లాకు ఈ ప్రాజెక్టుతో కొత్త రూపు వస్తుంది. ప్రాజెక్టు అనుమతుల కోసం అన్ని వర్గాలు మద్దతు ప్రకటించాలి.

– మురళీయాదవ్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

★ 20ఏళ్లలో 25వేలకు పైగా రైతు ఆత్మహత్యలు జరిగాయి. బోరు బావులు తవ్వి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును స్వాగతిస్తున్నాం.

– రాఘవేందర్‌రెడ్డి, తెలంగాణ రైతు రక్షణ సమితి

★ తాగునీరు, పశు సంపదను రక్షించుకునేందుకు వేసవిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. నాగల్‌గిద్ద, మనూరు, కంగ్టి మండలాలకు కూడా నీరు అందించాలి.

– మల్‌శెట్టి యాదవ్, మనూరు

★ దూరదృష్టితో రైతులపై అభిమానంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపడుతోంది. పర్యావరణంతో పాటు రైతాంగానికి కొత్త జీవితం వస్తుంది.

– విజయేందర్‌రెడ్డి, సీడీసీ చైర్మన్, సంగారెడ్డి

★ వర్షాధారంగా సాగు చేస్తున్న ఈ ప్రాంతానికి కాళేశ్వరం జలాలే పరిష్కారం. ప్రాజెక్టుతో ప్రజల దైనందిన జీవితాల్లో మార్పు వస్తుంది. వలసల నివారణకు మార్గం ఏర్పడుతుంది.

– పి.నరహరి రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్

★ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో రెండో అభిప్రాయానికి తావు లేదు. ప్రతీ రైతు గుండెల్లో ఈ ప్రాజక్టు ద్వారా కేసీఆర్ నిలిచిపోతారు. త్వరగా పనులు పూర్తి చేయాలి.

– ప్రభుగౌడ్, సీడీసీ మాజీ చైర్మన్

★ గత పాలకుల నిర్లక్ష్యంతోనే నారాయణఖేడ్‌లో తాగునీరు కూడా లేదు. కాళేశ్వరం ద్వారా నీరు రావడం మా అదృష్టం. అన్ని తండాలు, గ్రామాలకు నీరు అందించాలి.

– రవీందర్ నాయక్, ర్యాకల్

★ సాగునీటి ప్రాజెక్టులతో ప్రజల జీవన విధానంలో సానుకూలమైన పెను మార్పు వస్తుంది. కాళేశ్వరంతో జిల్లాకు సింగూరు జలాలు తేవడం ఆచరణ సాధ్యమే

– శ్యాం ప్రసాద్‌రెడ్డి, రిటైర్డ్ ఇంజినీర్ల సంఘం

కాళేశ్వరంతో కొత్త కళ



స్థానిక పర్యావరణ పరిరక్షణ, జీవనోపాధి మార్గాలు ఈ ప్రాజెక్టు ద్వారానే మెరుగవుతాయి. సరైన ప్రాజెక్టులు లేక రాష్ట్రంలో లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతోంది. టీఆర్ఎస్ హయాంలోనే సింగూరు ద్వారా జిల్లాకు సాగు నీరు అందుతోంది. కాళేశ్వరం ద్వారా తాగు, సాగునీటి ఎద్దడి తొలగి కొత్త కళ వస్తుంది.

– ఫరీదుద్దీన్, ఎమ్మెల్సీ



సరికొత్త అభివృద్ధి

కంగ్టి, మనూరు మండలాలకు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందించాలి. నారాయణఖేడ్ ప్రాంతంలో సరికొత్త అభివృద్ధికి ఈ ప్రాజెక్టు నాంది పలుకుతుంది.

– బిడకన్నె హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్మన్, నారాయణఖేడ్

ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించండి: ఆర్డీఓ

టేక్మాల్(మెదక్): ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు వివరించాలని మెదక్ ఆర్డీఓ నగేష్ సూచించారు. మండల కేంద్రమైన టేక్మాల్ ఎంపీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికీ మరుగుదొడ్డి కట్టుకొని పారిశుద్ధ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. మరుదొడ్డి కట్టుకుంటేనే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో మొక్కలు నాటి లక్ష్యాన్ని సాధించాలన్నారు. రైతుల పొలాల వద్ద, బీడు భూముల్లో, పాఠశాలల వద్ద, ఇళ్ల వద్ద, రోడ్ల వెంబడి ఎక్కడా ఖాళీ స్థలాలు ఉన్నా మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. మరుగుదొడ్లు కట్టించాల్సిన పూర్తి బాధ్యత సర్పంచ్‌లు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో ఎంపీడీఓ విష్ణువర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్‌కుమార్, ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ ముఖ్తార్, వైస్‌ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు సలీం, పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, ఎంపీటీసీలు సిద్ధయ్య, సంధ్యారాణి, మల్లయ్య, పార్వతి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, బీరప్ప, పోలు, నర్సింలు, సంగీత, ఏపీఓ సుధాకర్, పీఆర్ ఏఈ కృష్ణ, ఏపీఎం నాగరాజు, ఏఈఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారులకు కొండచిలువ అప్పగింత

కౌడిపల్లి(నర్సాపూర్): పాఠశాల సమీపంలోని పొలంవద్ద కనిపించిన కొండచిలువను గిరిజలు అటవీశాఖ అధికారులకు అప్పగించారు. బుధవారం కౌడిపల్లి బతుకమ్మతండా ప్రాథమిక పాఠశాలకు ఎస్ఎంసీ చైర్మన్ దెవాసోత్ పాండు మంచినీరు పెట్టేం దుకు వెళ్లాడు. పాఠశాలకు మంచినీరు తెస్తుండగా సమీపంలోని పొలం పక్కన కొండచిలువ కనిపించడంతో విద్యార్థులు భయపడతారని దాన్ని సంచిలో వేసుకుని వచ్చి అటవీశాఖ అధికారులకు అప్పగించారు. సెక్షన్ అధికారి గీత, బీట్ అధికారి రా ములు కొండచిలువను స్వాధీనం చేసుకుని స్థానిక అడవిలో వదిలేశారు. కొండ చిలువ 6ఫీట్లకు పైగా పొడవు ఉంది.



జాతీయ ప్రతిభా పురస్కారాలకు సిద్ధార్థ కళాశాల విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇటీవల ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ జాతీయ ప్రతిభా పురస్కారాలకు సిద్ధార్థ కళాశాలకు చెందిన 21మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు దీపిక, దివ్యబాల, సాయిప్రియ, నాగదివ్య, శ్రేయ, స్వాతి, సుష్మ, రాజు, ప్రవళిక, నవీన్‌కుమార్, తబస్సుమ్‌సుల్తానా, సుధా, అంజుమ్, శ్వేత, శిరీషా, మౌనిక, సంధ్య, శ్వేత, వందన, డెబోరా, మల్లేశం ఎంపికైనట్లు తెలిపారు.

వీరికి డిగ్రీలో మూడేళ్లపాటు రూ.10వేల చొప్పున, పీజీలో రెండేళ్లపాటు రూ.20వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందుతాయని తెలిపారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌చౌదరి, అధ్యాపక బృందం అభినందించారు.

445వ రోజుకు చేరిన వేములఘాట్ దీక్షలు



23డీబీకే45-వేములఘాట్‌లో దీక్షలు

తొగుట(దుబ్బాక): 14 గ్రామాల ప్రజల జీవితాలను కనుమరుగు చేసే కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్‌ను నిర్మించొద్దంటూ వేముల ఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు 445వ రోజుకు చేరాయి. బుధవారం దీక్షలో కె.పోశయ్య, గాండ్ల శ్రీశైలం, వై.బాలయ్య, టీ.మల్లయ్య, ఎన్.రామయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి గ్రామాలు ముంపునకు గురికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పరిహారం చెల్లించాలని ఆందోళన


ప్రాజెక్టు పనుల వద్ద ఆందోళన చేస్తున్న ముంపు బాధితులు

చిన్నకోడూరు(సిద్దిపేట): చంద్లాపూర్ శివారులో నిర్మిస్తున్న రంగనాయక సాగర్ ప్రాజెక్టులో తాటి, ఈత చెట్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ప్రాజెక్టు కార్యాలయం ముందు ఆందోళన చేశారు. గ్రామంలో 154 కుటుంబాలు పూర్తిగా కుల వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో తాటి, ఈత చెట్లు ముంపునకు గురై ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. తమకు ఉపాధి అవకాశాలతో పాటు నష్టపరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పలువురు రైతులు తమకు నష్టపరిహారం పంపిణీలో వ్యత్యాసం చూపారని, తమకు సరైన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు అధికారులు అక్కడకు చేరుకుని నష్టపరిహార విషయం ఉన్నతాధికారులకు వివరించి న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.

సీపీఎస్ విధానం రద్దుచేసేదాక ఉద్యమిస్తాం

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

తొగుట(దుబ్బాక): కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేదాక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తెలిపారు. గుడికందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సెప్టెంబర్ 1- విద్రోహదినం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలన్నారు. ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు పరమేశ్వర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిల్పామోహన్‌రెడ్డి విజయం ఖాయం



బెజ్జంకి(సిద్దిపేట): నంద్యాలలో జరుగుతున్న శాసనసభ ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అఖండ విజయంతో గెలుపొందడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి శ్రీనివాస్‌రావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బెజ్జంకిలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ రోజు అక్కడ జరిగిన పోలింగ్ సరళిలో స్పష్టమైన అధికృత ఉన్నట్లు కనపడుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి రానున్న శాసనసభ ఎన్నికల్లో ఉంటాయని వైఎస్సార్‌సీపీ అత్యధిక స్థానాలు గెలిచి స్పష్టమైన మెజార్టీతో అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

28న మల్లన్న ఆలయంలో హుండీ లెక్కింపు

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో ఈనెల 28న హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రామకృష్ణారావు తెలిపారు. బుధవారం కొమురవెల్లిలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న ఉదయం మల్లన్న ఆలయంలోని ఆలయ ముఖమండపంలో ఆలయంలోని మొత్తం హుండీలను లెక్కిస్తామని తెలిపారు. భక్తులు శ్రీమల్లికార్జున స్వామికి సమర్పించిన నగదు, మిశ్రమ వెండి, మిశ్రమ బంగారు ఆభరణాలతో పాటు బియ్యాన్ని లెక్కిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్లు రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, ఏఈఓ ప్రతాప్, సిబ్బంది వైరాగ్యం జగన్, నర్సింహులు, బత్తిని పోచయ్య, మ్యాకల పోచయ్య, బి.అంజయ్య, సార్ల విజయ్‌కుమార్, కొండ శ్రీనివాస్, హైమత్, వెంకటాచారిలు పాల్గొన్నారు.

పొదుపులో అందరికీ ఆదర్శం

రూ.80 లక్షలు దాటిన నియమిత పొదుపు

- సంఘ సభ్యులకు తక్కువ వడ్డీతో రుణాలు
- సమష్టి కృషితో 'కోహెడ మహిళా పొదుపు సంఘం' పరుగులు



కోహెడ మహిళా పొదుపు సంఘం-1 కార్యాలయం

కోహెడ(హుస్నాబాద్)

నేటి పొదుపు భావితరాలకు ఓ మలుపు.. అనే సామెతను నిజం చేస్తోంది.. కోహెడ మహిళా పొదుపు సంఘం. స్వయంకృషితో సహకార ఉద్యమ బాటలో ముందుకు సాగుతోంది. 2003 సంవత్సరంలో ప్రారంభమైన సంఘం అంచలంచెలుగా సభ్యులు, పాలకవర్గం పరస్పర సహాయ సహకారాలతో అభివృద్ధి బాటలో పరుగులు పెడుతోంది. గ్రామీణ ప్రజల్లో సమష్టిగా పొదుపు చేసే అలవాటులో సంఘం కృషి ఎంతో ఉంది. ప్రతి సభ్యురాలికి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి పునాదులు వేస్తున్నారు. మహిళా సంఘం పరస్పర సహాయం, ప్రజాస్వామ్య పద్ధతి, స్వావలంబన ప్రాతిపదికలుగా సభ్యుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

50 మందితో ప్రారంభం..

2003లో 50 మంది సభ్యులతో సంఘం ప్రారంభమైంది. కోహెడ, కూరెల్లా, బస్వాపూర్, చంచెల్‌చెర్వుపల్లి, శ్రీరాములపల్లి, పరివేద, వింజపల్లి, రాంచంద్రాపూర్, బెజ్జంకి మండలం దాచారం సంఘాలతో కలిసి సమితిగా ఏర్పడింది. సభ్యుల ఆర్థికాభివృద్ధి మెరుగు పరచడమే లక్ష్యంగా మహిళా పొదుపు సంఘం-1 , మహిళా పొదుపు సంఘం -2గా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం రెండు సంఘాల్లో సుమారు 1100 మంది సభ్యులు ఉన్నారు.

సభ్యులకు పొదుపు సంఘం చేయూత..

గ్రామీణ ప్రాంతాల్లో ఒక క్రమ పద్ధతితో నియమిత పొదుపు నెలకు రూ. 50ల చొప్పున పొదుపు చేసుకున్న సంఘం సభ్యులకు మూడింతలుగా అప్పు రుణ సౌకర్యం కల్పిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడుతోంది. నెలలో కనీసం ఒక రోజు సంపాదనను పొదుపు చేయటం వలన వృద్ధాప్యంలో ఇతరులపై ఆధార పడకుండా జీవితాన్ని స్వతంత్రంగా గడపగలిగే మనోధైర్యాన్ని సభ్యులలో కల్పిస్తోంది. గ్రామంలోని 18 నుంచి 65 సంవత్సరాలు నిండిన వారిని సంఘంలో సభ్యత్వం కల్పిస్తోంది. ఎంత ఎక్కువ మందిని చేర్పిస్తే అంత ఎక్కువ నిధులు పెరిగి ఎక్కువ సభ్యుల ఆర్థిక అవసరాలు తీర్చేందుకు సంఘం కృషి చేస్తుంది.

ఇంటి అవసరాలకు చింత లేదు..



ఇంటి అవసరాల కోసం పొదుపు డబ్బులు ఉపయోగపడుతున్నాయి. పొదుపు పై మూడింతలు అప్పును సంఘం నుంచి పొందాను. క్రమం తప్పకుండా ప్రతీ నెల పొదుపు డబ్బులు బాధ్యతతో చెల్లిస్తాము. తీసుకున్న అప్పు డబ్బులకు రూ.1 వడ్డీ తీసుకుంటారు. *- బండెల రాజమణి, గృహిణి, కోహెడ*

బాధ్యతతో పని చేస్తున్నాం



బాధ్యతాయుతంగా సంఘం నియమ, నిబంధనలకు ప్రథమ ప్రాధాన్యతను ఇస్తాం. సంఘం అభివృద్ధికి బాధ్యతతో పనిచేస్తూ ముందుకు సాగుతున్నాం. సంఘ అభివృద్ధికి సభ్యుల సహాయ సహకారాలు మరువలేనివి. *-లావణ్య, మహిళా పొదుపు సంఘం-1 గణాంకురాలు*

సమష్టి కృషితో అభివృద్ధి పథంలో..



సమష్టి కృషితో పొదుపు సంఘం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది. ఒకరికోసం అందరూ.. అందరికోసం ఒకరుగా తమ వంతు తోడ్పాటునందిస్తున్నాం. సభ్యుల అభివృద్ధికి పాటుపడుతున్నాము. *- ఎర్ర తార, మహిళా పొదుపు సంఘం-1 అధ్యక్షురాలు*

రూపన్‌వాలా కమిటీ ప్రతుల దహనం


కమిటీ ప్రతులను దహనం చేస్తున్న దృశ్యం

సిద్దిపేటఎడ్యుకేషన్: పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎదుట బుధవారం రూపన్‌వాల కమిటీ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు శ్రీకాంత్, రవి మాట్లాడుతూ వేముల రోహిత్ మృతి విషయంలో వ్యక్తిగత కారణాలతో చనిపోయాడని తేల్చడం సరికాదన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, తిరుపతి, మల్లేశం, నాగరాజు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రత్యేక చెక్‌పోస్టుల ఏర్పాటు



వాహనాలను తనిఖీలు చేపడుతున్న పోలీసులు

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట జిల్లాలో అక్రమ పశువుల రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో బుధవారం పోలీసులు ఆకస్మికంగా పలు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాలతో జిల్లాలో బేగంపేట పోలీసు స్టేషన్ వద్ద, పొన్నాల ఎక్స్ రోడ్డు, రాజ్‌గోపాల్‌పేట వద్ద, గుగ్గిళ్ల క్రాసింగ్ వద్ద, పోతురెడ్డిపేట, వంటిమామిడి చౌరస్తా వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో సీఐ, ఎస్‌ఐలు రోడ్లపై వచ్చి వాహనాల తనిఖీలు చేపట్టారు.

నూతన కోర్సులతో వృత్తి విద్యకు మేలు

సిద్దిపేటఎడ్యుకేషన్: ఇంటర్ విద్యలో నూతన ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సంకల్పించడం సంతోషదాయకమని తెలంగాణ ప్రైవేట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం. మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన చేయడం శుభ పరిణామమని తెలిపారు. ఒకేషన్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగాల కల్పన కోసం కమిటీని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ లక్ష్యానికి తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు.

అభ్యర్థులకు ఆఫర్ పత్రాల అందజేత



ఆఫర్ లెటర్లు అందిస్తున్న దృశ్యం

సిద్దిపేట జోన్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం స్కిల్స్ సెంటర్‌లో వివిధ కంపెనీలకు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ పత్రాలను అందజేశారు. సిద్దిపేట సెంటర్ కోఆర్డినేటర్ పవన్‌కుమార్ అధికార ప్రతినిధి సురేష్‌రెడ్డిలు 15 మంది అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను అందించారు. ఈ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, కుమార్, గణేష్, నరేష్, మానస, రజిత, మౌనిక, నిఖిల, అనూష తదితరులు పాల్గొన్నారు.

8వ రోజు కొనసాగిన తపాలా కార్మికుల సమ్మె

సిద్దిపేట టౌన్: వివిధ డిమాండ్ల సాధనలో భాగంగా తపాలా ఉద్యోగులుచేస్తున్న సమ్మె బుధవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. సిద్దిపేట పట్టణంలోని తపాలా కార్యాలయం ఎదుట ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ సంఘం సూచించిన సవరణలతో పాటు, జీడీఎస్ కమిటీ నివేదిక అమలు చేయాలన్నారు.జీడీఎస్ లకు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని కోరారు. సంఘం ప్రతినిధులు రాంచంద్రం, వెంకటేశ్, పరశురాములు, మనోహర్, ఎల్లయ్య, చందర్‌రావు, నాంపల్లి, తిరుపతి రెడ్డి, మీనా, శ్రీలత పాల్గొన్నారు.

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి) 11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక:
నటరాజ్ 70.ఎం.ఎం 11.00,2.00,6.00,9.00
నిన్ను కోరి: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం. (సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

సదాశివపేట: సెప్టెంబర్ 19న నిర్వహించనున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెను కార్మికులందరు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి. సాయిలు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాలపరిమితి ముగిసిన జీఓలను వెంటనే సవరించి కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అనిల్, నాగభూషణం, కృష్ణ, మల్లేశం, ప్రవీణ్, వీరన్న, విజయ్, సంతోష్, శేఖర్, శ్రీశైలం, రమేష్‌గౌడ్, అశోక్, సంజీవులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

సంగారెడ్డి రూరల్ : నవరాత్రోత్సవాల్లో మట్టి ప్రతిమలనే పూజిస్తే పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లదని సర్పంచ్ వనజా జనార్దన్ తెలిపారు. మండల పరిధిలోని కలబ్‌గూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం తయారు చేసిన మట్టి విగ్రహాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ లాంటి రసాయనాలు, రంగులతో తయారు చేస్తున్న విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ పత్రం అందజేత

సదాశివపేట: ముఖ్యమంత్రి సహాయనిధిని లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం సదాశివపేటలో సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారురాలు మర్తమ్మకు ముందస్తు వైద్యచికిత్సల నిమిత్తం లక్ష రూపాయల ఎల్‌ఓసీ మంజూరు పత్రం అందజేశారు. జిల్లా గ్రంథాయల సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, గణపతి షుగర్ సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి తదితరులున్నారు.

ఎప్పుడు కూలుతుందో?



రాంనగర్ పరిధిలోని ఓ ఇంటి మొదటి అంతస్తుపై రాగిచెట్టు పెరిగి పక్కన ఉన్న నివాసాలపై పడేలా ఉంది. కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గోడలు పెచ్చులూడి చెట్టు కింద పడేలా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.
–సంగారెడ్డి టౌన్

కొనసాగుతున్న స్కూల్ గేమ్స్



కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు



సదాశివపేట: పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సంగారెడ్డి రూరల్:కంది మండల పరిధిలోని ఇంద్రకరణ్ జడ్పీహెచ్ఎస్ ఆవరణలో 63వ స్కూల్స్ గేమ్స్ కొనసాగుతున్నాయి. బుధవారం వివిధ క్రీడల్లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ గేమ్స్‌ను మండల స్థాయి ఎంపిక కోసం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వెంకట్‌నర్సింలు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో అండర్–14, 17 విభాగాల్లో నిర్వహించి గెలుపొందిన జట్ల నుంచి మండలస్థాయికి క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంగారెడ్డిలో..

సంగారెడ్డి మండలంలోని విద్యార్థులకు సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో స్కూల్స్ గేమ్స్ నిర్వహిస్తున్నారు.స్కూల్ గేమ్స్‌లో భాగంగా బుధవారం విద్యార్థినులకు కబడ్డి, ఖో–ఖో క్రీడల పోటీలు జరిగాయి. అండర్–14, 17 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండల స్థాయి జట్టుకు ఎంపిక చేస్తున్నట్లు ఎంఈఓ వెంకట్ నర్సింలు తెలిపారు.

క్రీడలకు ప్రాధాన్యత

సదాశివపేట: ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తుందని, క్రీడాకారులు ప్రతిభ చాటి పతకాలు సాధించాలని ఎంఈఓ అంజయ్య సూచించారు. బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మండల స్థాయిలో పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. 45 మందిని మండల స్థాయి క్రీడాకారిణులుగా ఎంపిక చేశారు.

జిల్లా జట్ల ఎంపిక

కొండాపూర్(సంగారెడ్డి):ఈ నెల 28 నుండి 30వ వరకు స్కూల్ గేమ్స్‌లో భాగంగా అండర్–14, 17 బాలబాలికల జిల్లా జట్లను ఎంపిక చేస్తామని బుధవారం స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. 28న వాలీబాల్, 29న ఖోఖ, 30న కబడ్డీ జట్లను ఎంపిక చేస్తామన్నారు.సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీల్లో మండల స్థాయిలో ఎంపిక చేసిన జట్లు పాల్గొంటాయన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

సదాశివపేట: తెలంగాణలో 2019లో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోవూరి సంగమేశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని శ్రీ శంభులింగేశ్వర మందిరంలో పట్టణ బీజేవైఎం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువకులందరు బీజేవైఎంలో చేరి పని చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శ్రమించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జి హనుమంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్‌రావు, జిల్లా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

సదాశివపేట: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.ఈ నెల 29, 30న తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె కరపత్రం విడుదల చేశారు. ప్రవీణ్‌కుమార్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌లు మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీలో రెండు సార్లు కార్మికులకు వేతనాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లోని మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఎందుకు పెంచడంలేదని ఆయన ప్రశ్నించారు.

Zone Guide

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

సంగారెడ్డి టౌన్:పురపాలక సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని హెచ్ఎండీఏ ద్వారా సంగారెడ్డికి అందజేసిన రెండు వేల మట్టి విగ్రహాలను గురువారం ఉదయం 11.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు చైర్‌పర్సన్ విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోపాటు కౌన్సిల్ సభ్యులు ఈ కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

కొనసాగుతున్న సెర్ప్ సిబ్బంది దీక్షలు

సంగారెడ్డి క్రైం:ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్ల సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న రిలే దీక్షలు బుధవారానికి ఎనిమిదో రోజుకి చేరాయి. పట్టణంలోని కలెక్టరేట్ వద్ద జిల్లాలో పని చేస్తున్న సెర్ప్ మండలస్థాయి ఉద్యోగులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ మండల స్థాయి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ తాము చేస్తున్న దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

మట్టి విగ్రహాల తయారీ



కొండాపూర్(సంగారెడ్డి):ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో వినాయకలను తయారు చేయటం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, ప్రజల ఆరోగ్యానికి హానికరం అని సంగారెడ్డి జైలు మ్యూజియం వద్ద గల గవర్నమెంట్ న్యూ హైస్కూల్ విద్యార్థులు మట్టితో ప్రతిమలను తయారు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో దాదాపు ఇరవై మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: గణేష్ మండపాలు



రామకృష్ణారెడ్డి
పట్టణ సీఐ

ప్రశ్న: వినాయక మండపాలకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?
జవాబు: ఇప్పటి వరకు సుమారు 40 వరకు దరఖాస్తులు వచ్చాయి. గతేడాది 204 మండపాలకు అనుమతి ఇచ్చాం.
ప్రశ్న: మండపాల ఏర్పాటుకు మీరిస్తున్న సూచనలు ఏమిటి?
జవాబు: గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే విషయంలో నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు సూచించాం.మండపాల వద్ద దుస్తులతో డెకరేషన్ చేయడం వల్ల దీపం పెట్టిన సమయంలో ఆకస్మాత్తుగా మంటలు ఎగసిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.
ప్రశ్న: మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చెయొచ్చా ?
జవాబు: మండపాల వద్ద డీజేలను పూర్తిగా నిషేధించాం. ఎవరైన కావాల్సి డీజేను కాని, పెద్దగా శబ్దం వచ్చే పరికరాలను ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటాం
ప్రశ్న: గణేష్ మండపాల నిర్వాహకులకు మీరిచ్చే సలహాలు ఏమిటి ?
జవాబు:గణేష్ మండపాల నిర్వాహకులు రాత్రి 10 గంటల వరకు అన్ని కార్యక్రమాలను ముగించుకోవాలి. మండపం వద్ద నిర్వాహకులు రాత్రి సమయంలో నిద్రించాలి. భక్తి పారవశ్యమైన పాటలనే ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పెట్టుకోవాలి. శాంతియుతంగా కార్యక్రమాలను నిర్వహించుకోవాలి.
–సంగారెడ్డి క్రైం

సాక్షి
సంగారెడ్డి | గురువారం | ఆగస్టు | 24 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ GATE/GPAT/AP PGECET Admissions 2017-18 at APSCHE
→ NABARD: Officer in Grade A & B Online Exam (Main) Call Letter
→ 139 Trade & Technician Apprentices at ISRO Propulsion Complex

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) α : β : γ = 1 : 3 : 2
2) α : β : γ = 3 : 2 : 1
3) α : β : γ = 2 : 3 : 1
4) α : β : γ = 1 : 2 : 3

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకావు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంతో ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

సంగారెడ్డి | గురువారం | ఆగస్టు | 24 | 2017
సాక్షి

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

IBPS RRB Special Reasoning

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్ల పడుతుంది



అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి




దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



టీశాట్ చానల్ ప్రారంభం



చానల్‌ను ప్రారంభిస్తున్న జేసీ వాసం వెంకటేశ్వర్లు

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలోని గ్రంథాలయంలో బుధవారం జేసీ వాసం వెంకటేశ్వర్లు టీశాట్ చానల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీశాట్, ఎపిశాట్ చానళ్లతో పాటు నాలుగు చానళ్లు ప్రసారమవుతాయన్నారు. ఈ చానల్‌లో విద్యకు సంబంధించిన సమాచారంతో పాటు టీఎస్‌పీఎస్సీకి సంబంధించిన విషయాలు తెలుసుకోవచ్చన్నారు. విద్యార్థులు, పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర, సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

'ఈ-పాస్'ను పరిశీలించిన పౌర సరఫరాల కమిషనర్



ఈ-పాస్ యంత్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలోని రేషన్ దుకాణంలో వినియోగిస్తున్న ఈ పాస్ విధానాన్ని బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ వెంకటేశం పరిశీలించారు. సాయంత్రం గ్రామానికి వచ్చిన ఆయన గ్రామంలోని రేషన్ దుకాణాన్ని సందర్శించారు. ఇటీవల ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ-పాస్ యంత్రం ఎలా పని చేస్తుందని డీలర్ పాండురంగారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ -పాస్ విధానంతో రేషన్ సరుకులు అందిస్తున్నందున వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు రావని కమిషనర్ పేర్కొన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయన వెంట సివిల్ సప్లై అసిస్టెంట్ కమిషనర్ కాశీవిశ్వనాథం, ఈ-పాస్ ప్రాజెక్ట్ మేనేజర్ రఘునందన్, టెక్నికల్ అధికారి శ్రావణ్, డీఎస్‌ఏ జీతెందర్ తదితరులు ఉన్నారు.

కార్మికుల మధ్య చిచ్చుకే ఎన్నికలు

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్

సంగారెడ్డిక్రైం: రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల మధ్య చిచ్చు పెట్టడానికే విద్యుత్ శాఖలో ఎన్నికలను తీసుకువచ్చిందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఆరోపించారు. సంగారెడ్డిలో బుధవారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ యూనియన్ 327 ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి పాతబస్టాండ్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 28 ఏళ్లుగా లేని ఎన్నికలను ప్రస్తుతం నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం కార్మికుల మధ్య చిచ్చుపెట్టడానికే ఎన్నికల మేనిఫెస్టోను ప్రవేశపెట్టిందన్నారు. ఒకే శాఖలో అధికారులకు ఒక విధంగా, కార్మికులకు మరో విధంగా వేతనాలు ఇస్తూ వివక్ష చూపుతున్నారన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న కార్మికులు ప్రమాదంలో పిట్టల్లా రాలుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విధి నిర్వహణలో ప్రాణాలు పోయిన కార్మికులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించడం లేదన్నారు. కార్మికులు ప్రమాదం బారిన పడితే సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి..

విద్యుత్ శాఖలోనూ కార్మికులు ప్రమాద బారిన పడిన సమయంలో అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తే సకాలంలో వైద్యం అందే అవకాశం ఉంటుందన్నారు. 50 ఏళ్ల నుంచి లేని ఐక్యత 327 యూనియన్ ఏర్పడిన తర్వాతే పటిష్టమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13 కార్మిక సంఘాలతో ఒక్కటైందే ఐఎన్‌టీయూసీ అన్నారు. 1982లో పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన సంజీవ్‌రెడ్డి నాయకత్వాన్ని బలపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ రాబోవు పేరిజన్ సాధించుకోవాలంటే క్రమబద్ధీకరణ అవసరమన్నారు. క్యాజువల్ లేబర్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని క్షేత్రస్థాయిలో వినియోగించుకుంటే ప్రయాణ ఖర్చులు ఇవ్వాలన్నారు. కార్మికులంతా ఐకమత్యంతో ఐఎన్‌టీయూసీకి అమూల్యమైన ఓటు చక్రం గుర్తుకే వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, అశోక్ వర్ధన్‌రెడ్డి, పూర్వ మెదక్‌జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూపాల్‌రెడ్డి, ప్రభాకర్, నాయకులు లింగం, నబీ, గోవిందరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింగూర్‌కు కొనసాగుతున్న వరద



పుల్‌కల్(అందోల్): గత రెండు మూడు రోజులుగా కురిసిన వర్షంతో బుధవారం కూడా ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి 8331 క్యూసెక్కుల నీటి ఇన్‌ఫ్లో ఉన్నట్లుగా ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ బాలగణేష్ తెలిపారు. సింగూర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 521.150 మీటర్ల నీటి మట్టం ఉంది. టీఎంసీలలో అయితే 16.89 టీఎంసీలు ఉన్నట్లు తెలిపారు.

నేడు మత్స్యకారులకు అవగాహన

సంగారెడ్డి టౌన్: జిల్లాలోని మత్స్యకారులకు గురువారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఉదయం 11 గంటలకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుజాత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో పాటు లైసెన్స్‌లు ఉన్న మత్స్యకారులకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.

లైబ్రేరియన్ నిజాయితీ

నారాయణఖేడ్: తనకు దొరకిన డబ్బుల బ్యాగను సదరు యజమానికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు ఓ లైబ్రేరియన్. నారాయణఖేడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫణిసుందర్ లైబ్రేరియన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. హైదరాబాద్ నుంచి బుధవారం నారాయణఖేడ్‌కు ఆర్టీసీ బస్సులో వచ్చాడు. హైదరాబాద్ నుంచి సంగారెడ్డి వరకు ఒక బస్సులో, సంగారెడ్డి నుంచి నారాయణఖేడ్ వరకు మరో బస్సులో ప్రయాణించాడు. సంగారెడ్డిలో తనతో పాటు ఎక్కిన తోటి ప్రయాణికుడు పక్కనే కూర్చున్నాడు. ఇద్దరి బ్యాగులు ఒకే రకంగా ఉండడంతో సదరు ప్రయాణికుడు లైబ్రేరియన్ ఫణిసుందర్ బ్యాగును తీసుకొని జోగిపేటలో బస్సు దిగాడు. ఫణిసుందర్ యథావిధిగా నారాయణఖేడ్‌లో బస్సుదిగాడు.



ఫణిసుందర్

బ్యాగు చేతిలోకి తీసుకోగా తనదికాదని అనుమానం వచ్చి తెరిచి చూడగా రూ.50వేల నగదు కనిపించింది. బ్యాగుపై అడ్రస్‌కోసం వెతకగా జోగిపేట హెడ్‌కానిస్టేబుల్ కృష్ణంరాజు అని, ఫోన్ నంబర్ సైతం ఉండడంతో ఆయనకు వెంటనే ఫోన్ చేశాడు. కృష్ణంరాజు నారాయణఖేడ్‌కు రాగా బ్యాగును ఆయనకు అప్పగించాడు. ఫణిసుందర్ నిజాయితీని పలువురు అభినందించారు.

స్నేహగీతిక.. సేవాదీపిక

అంగవైకల్యం కన్నా ఆత్మస్థైర్యం మిన్న అని నిరూపిస్తున్నారు వీళ్లు. పుట్టుకతోనే అంధత్వం ఉన్నా ఏనాడూ అధైర్యపడకుండా ముందుకు సాగారు. ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తున్నారు. గుమ్మడిదలకు చెందిన భిక్షపతి, కొడిపల్లికి చెందిన ప్రవీణ్, సంగారెడ్డికి చెందిన జ్ఞానేశ్వర్, నారాయణఖేడ్‌కు చెందిన రవీందర్, నర్సాపూర్‌కు చెందిన మధుసూదన్‌కు హైదరాబాద్‌లోని అంధుల పాఠశాలలో చదువుకునే సమయంలో స్నేహం కుదిరింది. ఒకే పాఠశాల, ఒకే కాలేజీ, ఒకే హాస్టల్ కావడంతో వీరి స్నేహం మరింత బలపడింది. పట్టుదలతో చదివి అందరూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. అంధత్వంతో తాము పడుతున్న కష్టాలు వేరేవారు పడకూడదన్న ఉద్దేశంతో అంధుల సంక్షేమ సంఘం స్థాపించి తమకు తోచిన సాయం చేస్తున్నారు. అంధులు కంప్యూటర్ సౌండ్ ద్వారా పాఠాలు విని చదువుకునేందుకు వీలుగా పాత కలెక్టరేట్ కార్యాలయంలో సౌండ్ లైబ్రరీని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి కలెక్టర్‌ను ఆహ్వానించడానికి బుధవారం వెళ్తుండగా కొత్త బస్టాండ్ వద్ద 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.



– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..

సెల్ఫీ తీసి పంపండి

రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి.

ఆ విగ్రహంతో సెల్ఫీ తీసి పంపండి. మీ పేరు, చిరునామా కూడా పంపండి.



ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తాం

వాట్సాప్ చేయాల్సిన నంబర్

90105 05588



కోహీర్ మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేయడం లేదు. దీంతో దోమలు వృద్ధి చెందడంతో అనారోగ్యాల బారిన పడుతున్నాము. విషయంలో అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

వేడుకలకు సర్వం సిద్ధం

- రేపటి నుంచి నవరాత్రులు
- ముస్తాబైన మండపాలు
- కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిట
- మత పెద్దలతో శాంతి సమావేశం

ఝరాసంగం(జహీరాబాద్): పార్వతిపుత్రుడు, ఆది దేవుడు వినాయకునికి స్వాగతం పలికేందుకు అంతా సిద్ధమవుతున్నారు. భక్తి శ్రద్ధలతో నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్ల కొనసాగిస్తున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు కుప్పానగర్, చీలపల్లి, కక్కర్‌వాడ, ఎల్గోయి, తుమ్మన్‌పల్లి, మేదపల్లి, ఈదులపల్లి, మాచ్నూర్ తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలు నెలకొల్పేందుకు ప్రత్యేకంగా మంటపాలను ఏర్పాటు చేస్తున్నారు గ్రామాల్లోని వాడవాడల్లో ఎటు చూసినా నవరాత్రుల సందడిగా కనిపిస్తుంది. మండలంలో సుమారుగా 100 వరకు వినాయకులను ప్రతిష్టింపచేయనున్నారు. ఆయా గ్రామాల్లో మండపాలను ప్రత్యేకంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబుచేస్తున్నారు.

సిద్ధంగా వినాయకులు..

గతంలో వినాయకులను కొనుగోలు చేసేందుకు జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుంచి కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం అలా కాకుండా మండల కేంద్రమైన ఝరాసంగంలో విగ్రాహాలను తయారు చేస్తున్నారు. రూ.200 నుంచి 15వేల వరకు అందుబాటులో ఉన్నాయి. దీంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇక్కడి నుంచే కొనుగోలు చేస్తున్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి..

నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకునేందుకు మండల కేంద్రమైన ఝరాసంగంలో పోలిస్‌స్టేషన్ ఆవరణలో వివిధ మతపెద్దలతో, రాజకీయపార్టీలు, నిర్వాహకులతో శాంతిసమావేశంను ఎస్‌ఐ లవకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశంలో జహీరాబాద్ డీఎస్పీ ఎస్.రవి, రూరల్ సీఐ క్రిష్ణకిషోర్‌లు హాజరై పలు సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

కోహీర్(జహీరాబాద్): పండుగలను ప్రశాంత మై వాతావరణంలో ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో జరుపుకోవాలని జహీరాబాద్ సీఐ సదా నాగరాజు పేర్కొన్నారు. కోహీర్ పోలీస్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీజేలు నిషేధించబడ్డాయని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ అంజయ్య, నాయకులు బస్వరాజ్‌పాటిల్, శంశీర్‌అలీ, కలీం పాల్గొన్నారు.

నిర్వాహకులు బాధ్యత కలిగి ఉండాలి..

నవరాత్రులు ముగిసే వరకు నిర్వాహకులు బాధ్యతతో కలిగి ఉండి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి. మండపాల ప్రతిష్ఠాపనకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలి. అధికారుల సూచనల మేరకు పాటించాలి. ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ పోలీసు అధికారి లేదా ఉన్నతాధికారులకు తెలుపవచ్చు. డీజే అనుమతి నిరాకరించడమైనది. పోలీసుఅధికారులు అందించిన సూచనలు పాటించాలి.

– లవకుమార్, ఎస్‌ఐ ఝరాసంగం



నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- విగ్రహాలను ఏర్పాటు చేసేవారు ముందస్తుగా పోలీసు మరియు సంబంధిత శాఖల అధికారులచే అనుమతి పొందాలి.
- మండపాల వద్ద రాత్రి వేళల్లో ఇద్దరు అంతకంటే ఎక్కువ సభ్యులు ఉండాలి.
- మండపంలో వర్షం కురిసిన సమయంలో నీరు రాకుండా ఏర్పాట్లు చేసుకోవాలి.
- విద్యుత్ వైర్లు తగలకుండా ఎత్తును సరి చూసుకుని మండపాలు ఏర్పాటు చేసుకోవాలి.
- అగ్నిప్రమాదాలు జరుగకుండా ఫైర్ ఎక్విప్‌మెంటు ఏర్పాటు చేసుకోవాలి.
- ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మైక్ పర్మిషన్ కలదు.
- మండపం వద్ద మద్యం సేవించరాదు.
- ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి.
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

న్యూస్ బాక్స్

చిన్నారులకు రుబెల్లె టీకాలు తప్పనిసరి



టీకాలు వేస్తున్న సర్పంచ్ తదితరులు

ఝరాసంగం(జహీరాబాద్): రుబెల్లా మరియు మీజెల్స్ టీకాలు ప్రతి విద్యార్థికి తప్పనిసరి అని గ్రామ సర్పంచ్ నరేష్‌కుమార్, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు బాల్‌షెట్టి, వైద్యాధికారి సుధాకర్, సీహెచ్‌ఓ సుదర్శన్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మేదపల్లి, జునేగాం, జీర్లపల్లి, గినియార్‌పల్లి, దేవరంపల్లి, చీలమామిడి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 25 వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నేటి వరకు 4,200మంది చిన్నారులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గోపాల్, అంగన్‌వాబా కార్యకర్తలు, ఆశకార్యకర్తలు, ఏఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.

టీకా అందరూ వేసుకోవాలి



విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

న్యాల్‌కల్(జహీరాబాద్): చిన్నారులందరికి ఎంఆర్ వాక్సిన్ తప్పకుండా వేయాలని మిర్జాపూర్ (బీ)పీహెచ్‌సీ వైద్యుడు సుదాకర్ సిబ్బందికి సూచించారు. మిర్జాపూర్ (బీ)లోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మీజెల్స్ రుబెల్లా టీకా మందును వేసుకోకుండా మిగిలిపోయిన విద్యార్థులకు బుధవారం టీకా మందును వేశారు. ఈ సందర్భంగా వైద్యుడు సుదాకర్ మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధిని నిర్మూలించాలంటే ఈ టీకా మందును ప్రతి ఒక్కరు వేసుకోవాలన్నారు. ఏ ఒక్కరు వేసుకోక పోయినా మళ్లీ ఈ వ్యాధి ప్రభలే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఆర్డీఓ అబ్దుల్ హమీద్

జహీరాబాద్ టౌన్: వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొవాలని జహీరాబాద్ ఆర్డీఓ అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆర్డీఓ మాట్లాడుతూ నూతన విద్యాఅవకాశాలు ఎన్నో ఉన్నాయన్నారు. రిటైల్, సామాజిక సేవ, ఎంటర్ ప్రిన్యూరోషిప్, పత్రికరంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. డీఎస్పీ నల్లమల రవి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. అసిస్టెంట్ ట్రెజరర్ అధికారి చిన్న సాయిలు మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు ప్రైవేట్‌తో పాటు ప్రభుత్వ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, రైల్వే, సివిల్‌సర్వీస్ తదితర వాటిలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రాజు మాట్లాడుతూ విద్యా, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొవాలన్నారు. రిసోర్స్‌పర్సన్ కళింగ కృష్ణకుమార్, కన్వీనర్ జలీల్‌లు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు ఆకళింపు చేసుకొవాలన్నారు. ఈ రంగంలో మంచి అవకాశాలు ఉన్నయన్నారు. ఆర్టీఓ అశ్వంత్‌కుమార్, అధ్యాపకులు అశోక్, రాజేందర్ కుమార్, సుజాత, అయేషాబేగం, రాజిరెడ్డి, వీరాబాయి, సైదులు, డాక్టర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కేతకీలో ధ్వజారోహణం

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వరాలయంలో ధ్వజారోహణము, స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం శ్రావణ మాసం ముగింపు సందర్భంగా ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద జెండాతో ధ్వజారోహణము కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సునితాపాటిల్, సర్పంచ్ రుద్రప్పపాటిల్, హన్మంత్‌రావుపాటిల్, సిద్రామప్పపాటిల్, ఆగమయ్యపాటిల్, ఉదయ్‌శంకర్‌పాటిల్, బాబూకుమార్, బస్వరాజ్‌పాటిల్ భక్తులు పాల్గొన్నారు.

మన జహీరాబాద్

సాక్షి
సంగారెడ్డి

గురువారం । ఆగస్టు । 24 । 2017

వెండితెర



ఫిదా: మోహన్
11.30, 2.30, 6.30, 9.30

బాహుబలి–2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)

నేనే రాజు నేనే మంత్రి:
సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.

జయ జానికి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

రాజోలలో ఘనంగా పల్లకీ సేవ



ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు, పల్లకీ సేవలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసం ముగింపు సందర్భంగా రాజోలలో ఉదయం హన్‌మాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి పల్లకీ సేవతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయం నుంచి ప్రారంభమైన సేవా పల్లకీ సేవలో ఎంపీపీ అధ్యక్షురాలు కమలాబాయి పాటిల్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు. హుస్సెల్లి, హద్నూర్ గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

జహీరాబాద్ రూరల్ సీఐ కృష్ణ కిషోర్

న్యాల్‌కల్(జహీరాబాద్): వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని జహీరాబాద్ రూరల్ సీఐ కృష్ణ కిషోర్ అన్నారు. బుధవారం హద్నూర్ పోలీసు స్టేషన్‌లో వినాయక ఉత్సవా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హద్నూర్, ఝరాసంగం, రాయికోడ్ ఎస్‌ఐలు సుభాష్, లవకుమార్, విశ్వనాథ్‌తో పాటు పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

నేడు గాయత్రి కళాశాల ఫ్రెషర్స్ డే

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నట్లు గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శాంతకుమార్, వైస్‌ప్రిన్సిపాల్ మహేష్‌లు తెలిపారు. సినియర్స్ జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు అధికారులు హాజరవుతున్నారని చెప్పారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైయ్యే కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

ఘనంగా సప్తాహ ముగింపు



మండల పరిధిలోని మామిడ్గి గ్రామంలో వారం రోజులుగా నిర్వహించిన సప్తాహ భజనలు బుధవారం ముగిశాయి. ముగింపు సందర్భంగా గ్రామంలో హన్‌మాన్ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. చిన్న, పెద్ద తేడా లేకుండా నిర్వహించిన ఈ ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుకతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

– న్యాల్‌కల్(జహీరాబాద్)

ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

ఎస్‌బీఎం జిల్లా మేనేజర్ కిరణ్

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామాలో ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా మేనేజరు కిరణ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో గ్రామస్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం కుటుంబాల సంఖ్య 9,900 అందులో ఇప్పటి వరకు 3,679 మరుగుదొడ్లు పూర్తి చేయించటం జరిగిందన్నారు. ఇంకా 5,420 నిర్మించేందుకు గుర్తించటం జరిగిందన్నారు. గ్రామాలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం తరపున రూ.12వేల బిల్లులను అందించటం జరుగుతుంన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి మరుగుదొడ్లు లేని వారి నుంచి దరఖాస్తులు



మాట్లాడుతున్న ఎస్‌బీఎం జిల్లా మేనేజర్ కిరణ్

స్వీకరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఎల్లయ్య, ఈఓపీఆర్డీ సాయిబాబా, ఏపీఓ అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సరిహద్దుల్లో వాహనాల తనిఖీలు



జహీరాబాద్ టౌన్: వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

జహీరాబాద్ టౌన్: రాష్ట్ర సరిహద్దుల్లో చిరాగ్‌పల్లి పోలీసులు బుధవారం వాహనాలను తనఖీలు నిర్వహించారు. 65 నంబర్ జాతీయ రహదారిపై చిరాగ్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ రాములు సిబ్బంది కర్ణాటక, మహరాష్ట్ర నుంచి వచ్చే వాహనాలను ముఖ్యంగా డీసీఎం వ్యాన్‌లు, లారీలను తనఖీలు చేశారు. బక్రీద్ పండగ పురష్కరించుకుని తనఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

గంగ్వార్ వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు

న్యాల్‌కల్(జహీరాబాద్): జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని గంగ్వార్ చౌరస్తా వద్ద బుధవారం చెక్ పోస్టును ఏర్పాటు చేసినట్లు జహీరాబాద్ రూరల్ సీఐ కృష్ణ కిషోర్, హద్నూర్ ఎస్ఐ సుభాష్ తెలిపారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ చెక్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమీపాన గల కర్నాటక రాష్ట్రం నుంచి వాహనాలను తనీఖీ చేయడం జరుగుతుందని, అక్రమంగా ఎవరైనా పశువులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. బక్రీద్ పండగ అయ్యేంత వరకు వాహనాల తనీఖీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

అధికారికంగా నిర్వహించాలని వినతి

జహీరాబాద్ టౌన్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు బుధవారం మొగుడంపల్లి తహసీల్దార్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలోరాష్ట్ర వర్గ సభ్యుడు జనార్ధన్‌రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా మల్లికార్జున్ పాటిల్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, సుధీర్ బండారీ, తుకరాం, రఫీ, రామన్న, విశ్వనాథం, సత్తార్‌మియా, ఆశోక్ పాల్గొన్నారు.

సకాలంలో రేషన్ సరకులు అందజేయాలి

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): చౌకదారు దుకాణాల్లో లబ్ధిదారులకు సరుకులు సకాలంలో అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రన్న డిమాండ్ చేశారు. బుధవారం ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్ బలరాంకు వినతిపత్రం అందజేశారు. కార్యాక్రమంలో ఉల్లాస్, ప్రవీణ్, నర్సింహులు, వినోద్, మహిపాల్, చిన్న పాల్గొన్నారు.

Zone Guide

డబుల్ బెడ్‌రూం ఇళ్లకు దరఖాస్తులు



కోహీర్(జహీరాబాద్): మండలంలోని కోహీర్, చింతల్‌ఘాట్ గ్రామాలకు చెందిన ఇళ్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు జీరాక్స్ కాపీ, ఒక పాస్‌పోర్టుసైజు ఫోటో జత చేయాలని తెలిపారు. ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం ఉదయం 11.30 గంటలకు దరఖాస్తులు స్వీకరించడానికి సంబందిత రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆయా గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇంటర్వ్యూ

ఎం.మల్లికార్జున్ స్వామి

అంశం: నిత్యావసర సరుకుల పంపిణీ

డిప్యూటీ తహసీల్దార్, కోహీర్



సాక్షి: మండలంలో ఎన్ని రేషన్ దుకాణాలు ఉన్నాయి, ఎన్ని ఖాళీలు?

అధికారి: మండలంలో 35 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అందులో కోహీర్, నాగిరెడ్డిపల్లి, కవేలి, సజ్జాపూర్‌లలో నాలుగు దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. ఇన్‌చార్జీల చేత సరుకులు పంపిణీ చేయిస్తున్నాము.

సాక్షి: మండలంలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి. కార్డుల వివరాలు?

అధికారి: మండలంలో 15,573 రేషన్ కార్డులు ఉన్నాయి. అందులో ఆంత్యోదయ కార్డులు 1,134, తెల్లరేషన్ కార్డులు (ఎఫ్‌ఏసీ) 14,439 ఉన్నాయి.

సాక్షి: అన్నపూర్ణ కార్డులు ఎన్ని ఉన్నాయి?

అధికారి: మండలంలో అన్నపూర్ణ కార్డులు ఒక్కటి కూడా లేదు. ఏ కారణం చేతనో మండలానికి అన్నపూర్ణ కార్డులు కేటాయించలేదు?

సాక్షి: మండలంలో ఎన్ని యూనిట్లు ఉన్నాయి. ఎంత బియ్యం పంపిణీ జరుగుతోంది?

అధికారి: మండలంలో 51,247 యూనిట్లు ఉన్నాయి, ప్రతినెల 3,30,912 కిలోల బియ్యం సరఫరా అవుతోంది.

సాక్షి: కిరోసిన్, చెక్కెర ఎంతెంత సరఫరా అవుతోంది?

అధికారి: మండలానికి నెలకు 77,865 లీటర్ల కిరోసిన్ సరఫరా జరుగుతోంది. చక్కెర నెలనెల సరఫరా చేయడంలేదు. అప్పుడప్పుడు పండుగలకు కార్డుకు అరకిలో చక్కెర సరఫరా చేస్తున్నారు.

సాక్షి: కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయి?

అధికారి: కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయో తెలియదు. దరఖాస్తులు వచ్చినా సైట్ మూసివేయడంతో అప్‌లోడ్ చేయడానికి వీలులేదు.

సాక్షి: బయోమెట్రిక్ యంత్రాల వాడకంలో సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి?

అధికారి: కొన్ని దుకాణాల్లో బయోమెట్రిక్ యంత్రాలలో సమస్యలు తలెత్తుతున్నట్లు తెలిసింది. సంబంధిత అధికారికి సమాచారం ఇచ్చాము. వాడకం తెలిక కొన్నిచోట్ల, ఇంటర్‌నెట్ సమస్యతో మరికొన్నిచోట్ల ఇబ్బందులు తలెత్తాయి.

– కోహీర్(జహీరాబాద్)





మునిపల్లి మండలంలోని చీలపల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయమైంది. చీలపల్లి చౌరస్తా నుంచి గ్రామం వరకు రోడ్డు పూర్తిగా ఎక్కడికక్కడ గుంతలు పడ్డాయి. రోడ్డుకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

ఆన్‌లైన్ అయోమయం

- ఈ పాస్ ఇబ్బందులు
- తలలు పట్టుకుంటున్న రేషన్ డీలర్లు
- సిగ్నల్ అందని గ్రామాలే అధికం
- మ్యాన్యువల్ పంపిణీకి అవకాశం ఇవ్వాలి

పుల్‌కల్(అందోల్): పౌరసరఫరల శాఖతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఈ పాస్ కేంద్రాల ద్వారనే సరుకులు ఇవ్వాలని అదేశించింది. అందుకు అనుగుణంగా జిల్లాలోని రేషన్ డీలర్లకు శిక్షణ సైతం ఇచ్చారు. అంత వరకు బాగనే ఉన్న క్షేత్ర స్థాయిలో మాత్రం అమలు చేయడం కోసం డీలర్లు తలలు పట్టుకుంటున్నారు. మారుముల గ్రామాల్లో అయితే కనీసం సెల్‌ఫోన్ మట్లాడెందుకే సిగ్నల్ లేని గ్రామాలు నేటికి ఉన్నాయి. ఆలాంటీ గ్రామాలో ఈ పాస్ ద్వరా సరుకులు పంపిణీ చేయడం తలకుమించిన భారం అవుతుందని డీలర్లు వాపోతున్నారు. కొన్ని మిషన్లు 14 కిలోలు, 18 కిలోల కంటే ఎకువగా తూకానికి పనికిరావడం లేదనే ఫిర్యాదులు ఉన్నాయి. దీంతో మంగళవారం జిల్లాకు ఎలక్ట్రానిక్ కాంటలను సరఫార చేసిన కాంట్రాక్టర్‌లు పుల్‌కల్ మండలంలోని పలు షాపులలను పరిశీలించారు. ఇందుకు కాంటల్లో లోపం వల్ల తక్కువగా చూపించడం లేదని కేవలం నేట్, బ్లుటూత్‌లు సక్రమంగా పనిచేయకపోవడంతోనే తూకంలో అక్కడక్కడ చిన్న చిన్న సమస్యలు వచ్చాయని కంపెని మేనేజర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. తాము సరాఫార చేసే



మిషన్‌ను పరిశీలిస్తున్న టెక్నిషియన్

ముందే పూర్తిగా పరిశీలించిన తర్వతనే పంపిణీ చేయడం జరిగిందని గ్రామాల్లో బ్లుటూత్‌తో కాంటకు సక్రమంగా అనుసందానం కాని కారణంగా తూకం ఇబ్బందులు తలెత్తినట్లు సూచించారు. పుల్‌కల్‌లోని షాపు నంబర్ 14లో కాంట 14 కిలోల నుంచి 18 కిలోల వరకు బాగానే చూపిస్తుందని 20 నుంచి 30 కిలోల మధ్య సక్రమంగా చూపిచడం లేదని డీలర్ రవీందర్ వివరించారు. మరి కోందరు అయితే ఈ పాస్ యాత్రం ఒక సారి ఓపెన్ చేసితే సాయంత్రం వరకు ఆలాగే ఉండాలి కాని ప్రతి సారి ఒకొక్కరికి అన్‌అఫ్ చేసి ఓపెన్ చేయడం వల్ల కనీసం రోజుకు ఐదు మందికి కూడ ఇవ్వలేకపోతున్నామని డీలర్ తెలిపాడు. పుల్‌కల్ మండలానికి 38 ఎలక్ట్రానిక్ తూకం యాత్రలతో పాటు థమ్మింగ్ మిషన్లు వచ్చాయని వాటిని 7 చెడిపోయినట్లు తెలిసింది.

మండలాల వారీగా శిక్షణ..



ప్రభుత్వం తీసుకున్న నీర్ణయానికి మేము పూర్తిగా సహకరి స్తాం. ఈ పాస్ కేంద్రాల ద్వారా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నం. కాని చాల మందికి దానిపై అవగాహన లేదు. మాకు శిక్షణ ఇచ్చిన వేల మందిలో ఇవ్వడం వల్ల మాకు అర్థం కాలేదు. మండలాల వారిగా శిక్షణ ఇస్తే బాగుంటుంది. ఈ నెల 23 అయిన బియ్యం ఇవ్వనందున జనాలు ఇబ్బంది పడుతున్నారు.ఈ నెల మ్యాన్‌వల్‌గా ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలి.

– విష్ణయ్య, డీలర్‌ల సంఘం అధ్యక్షుడు

మ్యానువల్‌గా ఇచ్చే అవకాశం లేదు..



ఈ పాస్ విదానం అమల్లోకి వచ్చిన తర్వత మ్యాన్‌వల్‌గా ఇచ్చే అవకాశం లేదు. ఆలస్యం అయిన ఖచ్చితంగా థమ్మింగ్ మిషన్ ద్వారానే ఇవ్వాలి. కొన్ని గ్రామాల్లో సిగ్నల్ రావడం లేదు. డీలర్లుకు కూడ సరైన అవగాహన లేదనే వాదనలు ఉన్నాయని అనగా అలాంటీ వారి కోసం కమీషనర్ కార్యలయం నుంచి సిబ్బంది గ్రామాలకు వస్తున్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్లీ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నారు.

– సమ్మయ్య, తహసీల్దార్

న్యూస్ బాక్స్

రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలి

మునిపల్లి(అందోల్): రెవెన్యూ సదస్సులో రైతులు పాల్గొని పట్టాపాస్‌బుక్‌లో తప్పులను సరి చేసుకోవాలని తహసీల్దార్ పద్మావతి పట్టాదారులను కోరారు. బుధవారం మండలంలోని పెద్దలోడి గ్రామంలో మూడో రోజు రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రికార్డు, పట్టాపాస్ బుక్‌లలో ఎవైనా తప్పులుంటే రెవెన్యూ సదస్సులో సరి చేసుకోవాలని రైతులను కోరారు. కార్యక్రమంలో ఆర్.చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఆయా గ్రామాల వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మునిపల్లి(అందోల్): విద్యార్థులకు చీలపల్లి సర్పంచ్ లక్ష్మి వీరన్న పాటీల్ పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని చీలపల్లి ప్రైమరీ పాఠశాలకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను విద్యార్థులకు అందించారు.

వంటగదుల నిర్మాణ పనులు ప్రారంభం

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని సింగూర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్‌ఆర్‌ఇజీఎస్ కిందా రెండు లక్షల వ్యయంతో నిర్మించే కిచన్ షెడ్‌కు బుదవారం ఎస్‌ఎంసీ కమిటీ చైర్మెన్ యాదగౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణలో నెలకోన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను అధికారులు సహకరించాలని కోరారు. ఏపీఓ యాదగిరి మట్లాడుతూ కిచెన్‌షెడ్ నిర్మాణంకు రెండు లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఇజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

రాయికోడ్ ముదిరాజ్ సంఘం ఎన్నిక



నారాయణ

రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌లోని శ్రీ పాండురంగ దేవాలయంలో బుధవారం గ్రామ ముదిరాజ్ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ నూతన ముదిరాజ్ సంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా గువ్వ నారాయణ, ఉపాధ్యక్షులుగా నదరి మొగులప్ప, పోగుల శ్రీనివాస్, గువ్వ వినయ్‌కుమార్, ఇందూరి సూర్యకాంత్, కార్యదర్శులుగా గారెల విజయ్, నాట్కరి విఠల్, బోరంచ నర్సింలు, కోశాధికారిగా తుంకుల విఠల్ తదితరులను ఎన్నుకున్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

- డీజేలకు అనుమతి లేదు
- మండపాలకు అనుమతి తప్పనిసరి
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- జోగిపేట సీఐ వెంకటయ్య



జోగిపేట సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటయ్య

జోగిపేట(అందోలు): వినాయక నవరాత్రోత్సవాలను పట్టణంలో ప్రశాంతంగా నిర్వహించాలని జోగిపేట సీఐ వెంకటయ్య సూచించారు. బుధవారం జోగిపేటలోని శ్రీరామా ఫంక్షన్ హాలులో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఎస్ఐ పరమేశ్వర్ అధ్యక్షత వహించారు. సీఐ మాట్లాడుతూ ఎక్కడ వినాయక విగ్రహాలను ప్రతిష్టించినా సమాచారం ఇవ్వాలని, మైక్ కోసం స్థానికంగా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. కుల, మత భేదాభిప్రాయాలు రాకుండా కలిసి మెలిసి నిర్వహించుకోవాలని అన్నారు. మండపాల వద్ద తప్పనిసరిగా ప్రతి రోజు నిర్వాహకులు కాపలా ఉండాలన్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే మండపాల వద్ద భక్తి గేయాలను మాత్రమే మైక్‌సెట్‌లో పెట్టాలన్నారు. 9, 11 రోజులలో మాత్రమే వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేయాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈ సారి కూడా ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనాన్ని జరుపుకునేందుకు సహకరించాలని కోరారు. ఎస్ఐ పరమేశ్వర్ మాట్లాడుతూ ప్రశాంతంగా భజనలు చేసుకుంటూ నిమజ్జనాన్ని చేసినట్లయితే వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అర్ఫత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివరాజ్, పట్టణ అధ్యక్షుడు గుర్రం సత్తయ్య, పట్టణ యువజన సంఘ నాయకుడు డాకూరి శంకర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మూత్రశాలలు నిర్మించాలి



రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. వివిధ తరగతుల్లో చదువుతున్న పాఠశాలలోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక బహిరంగ ప్రదేశాలకు వెళ్తున్నారు. విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొన్నేళ్లుగా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నా నాయకులు, అధికారులు హామీలు ఇస్తున్నారు తప్ప పాఠశాలలో సౌకర్యాల కల్పనకు కృషి చేయడం లేదు.

– నర్సింలు, రాయికోడ్



12

మన అందోల్

సాక్షి సంగారెడ్డి

గురువారం । ఆగస్టు । 24 । 2017

వెండితెర



ఫిదా: మోహన్
11.30, 2.30, 6.30, 9.30

బాహుబలి–2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)

పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.

నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

బీజేపీ ఇన్‌చార్జిగా ప్రభాత్‌కుమార్



నియామక పత్రాన్ని అందజేస్తున్న బుచ్చిరెడ్డి

జోగిపేట(అందోలు): అందోలు అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ ఇన్‌చార్జిగా జోగిపేటకు చెందిన ప్రభాత్‌కుమార్‌ను నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి నియమించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఉన్న ప్రభాత్‌కుమార్‌ను పార్టీ అధిష్ఠాన ఆదేశాల మేరకు నియామకం జరిపినట్లు బుచ్చిరెడ్డి తెలిపారు.నియోజకవర్గంలో పార్టీని పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

'నిరసనలో ఉపాధ్యాయులు పాల్గొనాలి'

మునిపల్లి(అందోల్): పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ చేపట్టనున్న నిరసనలో భాగంగా సెప్టెంబర్ 1న ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టాలని టీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి క్రమొద్దీన్ పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి ఎంఈఓ దశరథ్‌కు ఉపాధ్యాయులు సెలవుపత్రాలు అందజేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రాయికోడ్(అందోల్): కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు గాను టీఎస్‌సీపీఎస్ఈఏ సామూహిక సెలవు కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే దర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, వీఆర్ఓ విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు సుదర్శన్, డీ.విఠల్, శ్రీరామ్, శివకుమార్, చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు దుర్గయ్య, సంగయ్య, లక్ష్మణ్, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని బస్వాపూర్‌లో జోగిపేట ఎక్సైజ్ అధికారులు బుధవారం సాయంత్రం ఆకస్మీకంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు దుకాణల్లో అమ్ముతున్న కల్లు నమూనాలను సేకరించారు. ఎక్సైజ్ ఎస్ఐ లక్ష్మీనారాయణ ఉన్నారు.

మట్టి వినాయకుడినే పూజిద్దాం



మట్టి వినాయకుడినే పూజిద్దామని బుదేరా ఎస్‌వీఆర్ పాఠశాల విద్యార్థులు పలకలపై రాసి వినూత్న కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండలంలోని బుదేరా పాఠశాల ముందు పలకలపై మట్టివినాయకుడిని పూజిద్దాం, పర్యవరణాన్ని కాపాడుదాం అంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు నినాదాలు చేశారు. ప్రతి గ్రామంలో మట్టి వినాయకుడిని ఏర్పాటు చేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. - మునిపల్లి(అందోల్)

సమస్యలపై రాజీలేని పోరాటం

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నర్సింలు



మాట్లాడుతున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నర్సింలు

పుల్‌కల్(అందోల్): ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరటం చేస్తామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడి కొత్తపల్లి నర్సింలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో నిర్వహించిన మండల సమావేశానికి అయన హాజరై మట్లాడారు. ఇందుకు పలు వేతన సవరణలు చేయడం జరిగింది అంటే కేవలం ఉద్యమ ఫలితమేనని తెలిపారు. నేటికి పరిష్కారంకు నోచుకోని పలు సమస్యలను ఉద్యమాలతోనే పరిష్కరించుకోవాల్సి ఉందని అందుకు ఉపాధ్యాయులు ఉద్యమానికి సన్నదం కావాలని సూచించారు. ఇప్పటికి ప్రభుత్వంతో ఘర్షణ వాతవారణంలో కాకుండ స్నేహభావకంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే పలు మార్లు విద్యాశాఖ మంత్రి వద్ద చర్చలు జరుపడం జరిగిందని వివరించారు. ఇందుకు క్షేత్ర స్థాయి నుంచి సంఘ పటిష్ఠంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి రాజేందర్ రావు, మండల అధ్యక్షులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం...

మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా మల్లీకార్జున్, ప్రధాన కార్యదర్శిగా జగన్‌మోహన్‌రెడ్డి,అసోసియేట్ అధ్యక్షుడిగా జనార్ధన్, కార్యదర్శిగా రవికుమార్, మహిళ కార్యదర్శిగా విశాలాక్షీ, మహిళ అధ్యక్షురాలిగా సునితాబాయి, కార్యదర్శిగా శ్రీనివాస్‌లతో పాటు పుల్‌కల్ కాంప్లెక్స్ కార్యదర్శులుగా రాజు, శ్రీనివాస్, చౌటకూర్ కాంప్లెక్స్ కార్యదర్శులుగా శ్రీనివాస్‌రావు, శివకుమార్, శివంపేట కాంప్లెక్స్ కార్యదర్శులుగా వెంకటగౌడ్, నాగరత్నమాలను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు నర్సింలు, కార్యదర్శి రాజేందర్‌రావులు తెలిపారు.

నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తాం

టీఆర్ఎస్ సీనియర్ నాయకులు

జోగిపేట(అందోల్):



గెస్ట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

అందోల్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్ఠానవర్గం ఆదేశానుసారం పనిచేస్తామని అందోలు, పుల్‌కల్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పి.శివశేఖర్, రమేష్ బస్వరాజ్, టేక్మాల్ మాజీ ఎంపీపీ ఉపాధ్యాక్షులు వీరప్ప, మాజీ ఎంపీటీసీ నరేందర్, రాయికోడ్ మండల నాయకుడు రాజేష్‌లు అన్నారు. బుధవారం అందోలు గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో డిప్యూటీ సీఎంకు వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపించామన్నారు. తెలంగాణ ఉద్యమ ఫలితంగానే ఎన్నికల్లో అనుకూల ఫలితాలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే, ఎంపీల మధ్య ఉన్న దూరంతో నియోజకవర్గంలో పార్టీకి కొంత నష్టం జరుగుతుందన్నారు. పార్టీ అగ్ర నాయకులు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. సీఎం కేసీఆర్ ఆశించినట్లుగా బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న స్పూర్తితోనే పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

Zone Guide

సమ్మెను జయప్రదం చేయండి



పుల్‌కల్(అందోల్): సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు వచ్చే నెల 19న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి రాజయ్య కోరారు. బుధవారం పుల్‌కల్‌లో ప్రజా సంఘాల సమావేశంలో అయన మట్లాడుతు ప్రభుత్వం అనుసరింస్తున్న విదానాలతో కార్మిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోపించారు. అందుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 19న నిర్వహించే సమ్మెలో అన్ని వర్గల కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు పీఆర్‌టీయూ మండల సమావేశం



మునిపల్లి(అందోల్): పీఆర్‌టీయూ నూతన కార్యవర్గంను 24న బుదేరా కాలని ప్రైమరీ పాఠశాలలో ఎంపీక చేస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు అల్లాపూరం శంకరయ్య బుధవారం తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు నుంచి 3 గంటల వరకు కార్యవర్గంను ఎంపీక చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ



భాగేశ్

అంశం: పత్తి పంట- రక్షణ

ఏఈఓ, వట్‌పల్లి



సాక్షి: మండలంలోని ఎన్ని ఎకరాలలో పత్తి పంటను సాగు చేస్తున్నారు?

అధికారి: మొత్తంగా 13,730 ఎకరాల్లో పత్తిని సాగుచేస్తున్నారు.

సాక్షి: గులాబి రంగు పురుగుల నివారణ చర్యలు ఏవీ?

అధికారి: పత్తి పంటలో 50 మీటర్ల దూరంలో ఎకరాకు నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి. బుట్టలో పడిన రెక్కల పురుగులను ప్రతి రోజు చంపి వేస్తే గులాబి రంగు పురుగులను నివారించవచ్చు.

సాక్షి: తెల్ల దోమ ఉధ్రుతిని ఎలా నివారించవచ్చు?

అధికారి: పసుపు రంగు డబ్బాలకు జిగురు లేదా గ్రీజును పూసి పంట చేలల్లో అక్కడక్కడ ఉంచాలి. ఉధ్రుతి ఎక్కువగా ఉన్నప్పుడు ట్రైజోఫాస్ 2మి.లీ లీటరు నీటికి కలిపి పిచుకారి చేయాలి.

సాక్షి: రసం పీల్చే పురుగులను ఎలా నివారించాలి?

అధికారి: పత్తి పంటలో రసంపీల్చే పురుగులు ఎక్కువగా సోకుతుంది. నివారణకు మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో కలిపి కండానికి బ్రష్‌తో పూస్తే మంచి ఫలితం ఉంటుంది.

సాక్షి: పూత పిందె, గూడ రాలకుండా తీసుకోవాల్సిన చర్యలు?

అధికారి: పత్తి పంటలో వివిధ దశల్లో తెల్లదోమ, పేనుబంక వంటి తెగుళ్ల సోకినప్పుడు గూడ రాలుతుంది. ప్లానోఫిక్స్ 2మి.లీ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

సాక్షి: పత్తి పంటలో సూక్ష్మదాతు లోపాల ప్రభావం ఎలా ఉంటుంది?

అధికారి: సాధారణంగా పత్తి పంటలో మెగ్నీషియం ధాతు లోపం వల్ల పత్తి ఆకులు ఎర్రబడి ఎండి రాలిపోతాయి. బోరాన్ లోపం వల్ల కాయ పగుల్లు ఏర్పడతాయి.

- వట్‌పల్లి(అందోల్)

రోడ్లపై గుంతలు ఇంతేనా?



మండలంలోని తుమ్నూర్ సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గోతులతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేయాలని వారు కోరుతున్నారు.

–మనూరు(నారాయణఖేడ్)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

న్యూస్ బాక్స్

డబుల్ బెడ్రూం ఇళ్లకు దరఖాస్తుల స్వీకరణ

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండలంలోని కడ్పల్, సిర్గాపూర్ గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల నుంచి డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ చంద్రకళ బుధవారం తెలిపారు. కడ్పల్ నుంచి 135, సిర్గాపూర్ నుంచి 101 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు.

డైవర్షన్ రోడ్డుపై కూరుకుపోయిన లారీ

కల్హేర్(నారాయణఖేడ్): బుధవారం కల్హేర్–మాసాన్‌పల్లి మధ్యలో వాగు వద్ద మాసాన్‌పల్లి వాగు వద్ద కొత్తగా నిర్మిస్తున్న వంతెన పక్కన వేసిన డైవర్షన్ రోడ్డుపై ఓ లారీ బురదలో కురుకుపోయింది. కల్హేర్, మాసాన్‌పల్లి, మార్డి, బీబీపేట, కృష్ణాపూర్, ఇందిరానగర్, తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నారాయణఖేడ్ నుంచి నిజాంసాగర్ వైపు వెల్తున్న ఆర్టీసీ బస్సును కల్హేర్‌లో నిలిపేశారు. రోడ్డును క్లియర్ చేయకపోవడంతో బస్సును వెన్నక్కి మళ్లించారు.

రాణాపూర్ హనుమాన్ ఆలయంలో శక్తి కాండ్

మనూరు(నారాయణఖేడ్): మండల పరిధిలోని రాణాపూర్ హనుమాన్ ఆలయంలో బుధవారం శక్తి ఖాండ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రామాయణగాథ, హనుమాన్ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కల్హేర్ మండలం అంతర్‌గాం ఆశ్రమ పీఠాధిపతి కరణ్‌గజేంద్రమహరాజ్ హాజరై భక్తులకు ప్రవచానాలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి మాయికోడ్, తుమ్నూర్, బోరంచ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల హాజరయ్యారు.

కాళేశ్వరం కాలువతో మేలే..

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రధాన కాల్వ ప్యాకేజ్ 19పై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్‌హాల్‌లో బుధవారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. మూడు గంటల పాటు వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమానికి కలెక్టర్ మాణిక్క రాజ్ కణ్ణన్, జేసీ వాసం వెంకటేశ్వర్లు, పర్యావరణ ఇంజనీర్లు బద్రి, గిరీష్, పర్యావరణ పరిరక్షణ శిక్షణ మరియు పరిశోధన సంస్థ ప్రతినిధి కవిత, నీటిపారుదలశాఖ ఎస్ఈ మదుసూధన్ హాజరయ్యారు. వీరితోపాటు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఖేడ్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు ఎం.భూపాల్‌రెడ్డి, చింతాప్రభాకర్, ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్, స్థానిక నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నారాయణఖేడ్, కల్హేర్ మండలాలే కాకుండా మనూరు, నాగల్‌గిద్ద, కంగ్టి మండలాలకు విస్తరించాలని నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు కోరారు.

–నారాయణఖేడ్


కాలువ పనులు చేపట్టాలి..



కాళేశ్వరం నీటిని సాగుకు అందించేందుకు ప్రభుత్వం మా గ్రామం మీదుగా కాలువ పనులు చేపట్టాలి. తద్వారా రైతులకు మేలు చేకూరుతుంది. కాల్వ నిర్మాణం అవసరమే.

– మత్‌రాశి రాములు, రైతు, రాపర్తి, కల్హేర్ మండలం

సాగునీరు అవసరం..



సాగునీటి వనరుల అవసరం ఎంతైనా ఉంది. కాళేశ్వరం కాలువ నిర్మాణంతో రైతులకు మేలు చేకూరుతుంది. పంటలసాగుకు దోహదం చేస్తుంది.

– అంతన్నగారి అంజయ్య, రైతు, రాపర్తి, కల్హేర్ మండలం

ఊళ్లకు మేలు..



కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ నిర్మాణంతో కాలువ పరిధిలోని రైతులతోపాటు చుట్టుపక్కల పది గ్రామాల రైతులకు మేలు చేకూరుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పనులు కలుగుతాయి. కాలువ నిర్మాణ పనులు చేపట్టాలి.

– శంకరప్ప, రైతు, లింగాపూర్, నారాయణఖేడ్ మండలం


చాలామందికి లబ్ధి..



కాలువల నిర్మాణంలో భూములు పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇస్తుంది. కాలువ నిర్మాణంతో కొందరు రైతులు భూములు లోల్పోయినా చాలామందికి మేలు చేకూరుతుంది.

– పుప్పాల విఠల్, రైతు, బాణాపూర్, నారాయణఖేడ్ మండలం

ఎట్ల నిర్మిస్తరో తెల్వదు..



కాల్వ ఎక్కడి నుంచి ఎట్ల కడ్తరో తెల్వదు. రైతులకు నీటిపారం ఉంటే మాత్రం మంచిదే. దీంతో పంటలు బాగా పండించుకొంటారు. ఇది బాగానే ఉంటుంది.

– గౌని నర్సింహులు, రైతు, జూకల్, నారాయణఖేడ్ మండలం

ప్రజలను మభ్యపెట్టేందుకే అభిప్రాయ సేకరణ

బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

నారాయణఖేడ్: అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్క ఎకరాకూ సాగునీరివ్వని ప్రభుత్వం కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకే కాళేశ్వరం నుంచి సాగునీరు ఇస్తామని ప్రజాభిప్రాయ సేకరణకు తెరలేపిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు బుచ్చిరెడ్డి విమర్శించారు. నారాయణఖేడ్‌లో బుధవారం పార్టీ డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టీఆర్ఎస్ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీరు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్ళు పూర్తయినా ఎకరాకుకు కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. మళ్ళీ ఎన్నికలు దగ్గర పడుతున్నందున ప్రజలకు ముఖం చూపెట్టలేక కాళేశ్వరం ప్రాజెక్టు నీరు తెస్తామని ప్రజాభిప్రాయ సేకరణకు తెరలేపారన్నారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు, రైతులను మభ్యపెడితే నమ్ముతారను



సాయిరాంకు నియామక పత్రం అందిస్తున్న బుచ్చిరెడ్డి

కోవడం పాలకుల అవివేకమని అన్నారు. ఉద్యమ సమయంలో సింగూరు జలాలు జిల్లాకే దక్కాలన్న హరీశ్‌రావు మంత్రి అయి మూడున్నర ఏళ్ళు అవుతున్నా సింగూరు లోంచి తట్టెడు పూడిక మట్టిని కూడా తీయలేదని ఎద్దేవా చేశారు అన్నారు. గట్‌లింగంపల్లి ప్రాజెక్టులోకి నీరు తెచ్చి దానిద్వారా చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

కన్వీనర్‌గా సాయిరాం..

బీజేపీ నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్‌గా సాయిరాంను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి బుధవారం ఈ నియామక పత్రాన్ని సాయిరాంకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, ఉపాధ్యక్షులు వెంకట నర్సింహ్మారెడ్డి, డా. వెంకటేశం, నాయకులు సాయిరాం, క్రిష్ణ, సిద్ధయ్యస్వామితదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

తాగు నీటిలో మురుగు నీరు వస్తోంది..



మనూరు(నారాయణఖేడ్): మనూరులో హనుమాన్ ఆలయం పక్క కాలనీలో నిత్యం తాగు నీరు కలుషితమైతాంది. దీంతో నీటిని కనీస అవసరాలకు సైతం వాడలేని సరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

–రాంచెందర్, మనూరు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

12

మన నారాయణఖేడ్
సాక్షి సంగారెడ్డి
గురువారం | ఆగస్టు | 24 | 2017

వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఫిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15



బస్సు కోసం.. విద్యార్థుల ధర్నా..

నారాయణఖేడ్-రాయిపల్లి రూట్‌లో బస్సులను ఆయా గ్రామాల వద్ద నిలపడం లేదని, బస్సులను నిలపాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్ రాజీవ్‌చౌక్‌లో బుధవారం విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఎస్‌ఐ నరేందర్ డిపో మేనేజర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. -నారాయణఖేడ్

ప్రశాంతంగా పండుగ చేసుకోవాలి

నారాయణఖేడ్: గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకొబోయే నిర్వాహకులు, ఉత్సవ కమిటీలు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని ఎస్‌ఐ నరేందర్ కోరారు. శాంతియుతంగా పండుగ జరుపుకోవాలన్నారు.

కంగ్టి(నారాయణఖేడ్): మత సామరస్యంతో ఉత్సాహంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్‌ఐ నానునాయక్ అన్నారు. వినాయక నవరాత్రుల నేపథ్యంలో బుధవారం కంగ్టి పోలీసు స్టేషన్ ఆవరణలో మండలంలోని నాయకులు, మత పెద్దలు, సర్పంచ్‌లు, యూవజన సంఘాల కార్యకర్తలతో శాంతి సమావేశం నిర్వహించారు. వినాయక ఉత్సవాల సమయంలోనే బక్రీద్ పండుగ వస్తున్నందున హిందు, ముస్లింలు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండాలన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పుండ్లిక్‌రావు, వితాబాయి సురేందర్‌రావు, మల్‌రెడ్డి, అబ్రహం పాల్గొన్నారు.



సిర్గాపూర్: ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

సిర్గాపూర్(నారాయణఖేడ్): కులమతాలకతీతంగా వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని సిర్గాపూర్ ఎస్‌ఐ మురళిమోహన్ పిలుపునిచ్చారు. బుధవారం సిర్గాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. మండపాల నిర్వహణకు ముందుగా అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద నిర్వహకులు నిద్రించాలన్నారు. నిమజ్జనం రోజున డ్రైవరు, వాహనాల వివరాలు పోలీస్‌స్టేషన్‌లో సమర్పించాలన్నారు. వేరే మతస్థుల వారికి ఇబ్బందులు కలకుండా పండుగ వాతావరణం ఉండాలన్నారు కార్యక్రమంలో సర్పంచ్‌లు మల్లారి, బాలయ్య,సిర్గాపూర్, ఉప సర్పంచ్ శాంతాబాయి ధూమనాయక్ ఏఎస్‌ఐ మురళిమోహన్, బొక్కస్‌గామ పీఏసీఎస్ చైర్మన్ అశోక్‌కుమార్, కడ్పల్ ఎంపీటీసీ పరమేశ్వర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే

కల్హేర్(నారాయణఖేడ్): స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సెకండ్ ఇయార్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆసాద్ షారుఖ్, లెక్చరర్లు సాయిబాబా, సైదులు, ఉమాపతి, సంతోష్‌రెడ్డి, మాధవి, రేణుక పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నారాయణఖేడ్: సీపీఎస్ విధానం అమలులోకి వచ్చిన సెపెటంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాటిస్తూ నల్లబ్యాడ్జీలతో జిల్లా కేంద్రంలో ధర్నా చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కాశీనాథ్ జాదవ్, సీహెచ్ విఠల్ పిలుపునిచ్చారు. నారాయణఖేడ్‌లో బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో తలపెట్టిన ధర్నా వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మడుపతి నరేష్, అశోక్, గోవర్ధన్, లావణ్య, పాండురంగారెడ్డి, చాంద్‌పాష, నర్సింహులు, విజయ్‌కుమార్, సైమన్, విఠల్, గురునాథ్, హరిసింగ్, హన్మాండ్లు, పంచాక్షరి, యాదగిరి, విజయపాల్, ధన్‌సింగ్ పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన జిల్లా బృందం

మనూరు(నారాయణఖేడ్): మండలంలోని మాయికోడ్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా ఉపాధ్యాయ బృందం బుధవారం సందర్శించింది. విద్యార్థులకు ఉపాధ్యాయులు త్రీ ఆర్ విధానంపై చేపడుతున్న విద్యాభోదనను పరిశీలించారు. పలు ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలను సందర్శించిన వారిలో ఉపాధ్యాయులు వెంకట్‌రావు, ప్రతాప్‌రెడ్డి, బ్యాతయ్య ఉన్నారు.

వేగంగా మరుగుదొడ్ల నిర్మాణాలు

కల్హేర్(నారాయణఖేడ్): స్వచ్ఛ భారత్ మిషన్ కింద గ్రామాల్లో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కల్హేర్ ఎంపీడీఓ ఉమాదేవి ఈజీఏస్ సిబ్బందికి ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలంయలో ఉపాధి హమీ పథకం, మరుగుదొడ్ల నిర్మాణాలు, తెలంగాణ హరిత హారంపై సమీక్షించారు. కార్యక్రమంలో ఏపీఓ సంతోష్‌కుమార్, ఈసీ వేణుమాధవ్, టీఏలు నవీన్, పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మట్టి వినాయక విగ్రహాలనే వాడండి



నారాయణఖేడ్:

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలనే వినియోగించాలని వనితాక్లబ్ అధ్యక్షురాలు బౌగి స్వాతి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్‌చౌక్‌లో ఉచితంగా మట్టి విగ్రహాలను క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

విద్యార్థులకు అవగాహన..
మట్టి వినాయక విగ్రహాల తయారీపై పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూత్‌ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విద్యార్థులతో మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మనూరులో రెవెన్యూ సర్వే

మనూరు(నారాయణఖేడ్):

మండలంలోని రాయిపల్లి గ్రామ పంచయతీ పరిధిలో బుధవారం రెవెన్యూ సర్వే కొనసాగింది. అధికారులు ఇంటింటికి వెళ్లి రికార్డుల్లోని తప్పులను సరి చేశారు. సమావేశంలో వీఆర్వో సాయిలు, వీఆర్‌ఏలు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాగల్‌గిద్ద మండలంలో..
మండలంలోని ముక్టాపూర్, ఔదత్‌పూర్, ఇరక్‌పల్లి, కారముంగి, షాపూర్‌లో బుధవారం రెవెన్యూ సర్వే జరిగింది.

మార్డీలో కొనసాగుతున్న సర్వే
కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మార్డిలో బుధవారం సమగ్ర రెవెన్యూ సర్వే కొనసాగింది. గిర్దావర్ ఎండీ ఖాలీద్ ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు చెతక్, లాలయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

27న డీఎస్ఎంఎం జాతీయ సెమినార్

నారాయణఖేడ్: ఈ 27న హైదరాబాద్‌లో జరగనున్న దళిత్ శోషన్ ముక్తి మంచ్(డీఎస్ఎంఎం) జాతీయ సెమినార్‌ను విజయవంతం చేయాలని కేవీపీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం సంఘం జెండావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంటారి నర్సింహులు మాట్లాడుతూ..డీఎస్ఎంఎం సదస్సుకు దళిత మేధావులు, దళితబందువులు, బహుజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోషప్ప, సంగయ్య, సాయి, చిరంజీవి, సచిన్, దినకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేడు సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరణ

సిర్గాపూర్(నారాయణఖేడ్): సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు చేపట్టిన ఖిలాఫత్ దివస్ లో భాగంగా సాముహిక సెలవు, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను నేడు గురువారం ఆవిష్కరించనున్నట్లు టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు ఎంఏ. రహీమ్ బుధవారం తెలిపారు. ధర్నాలో ఉపాధ్యాయులు సంఘాలకు అతీతంగా పాల్గొనాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా కొనసాగేలా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ కంగ్టి సెక్టార్ సూపర్‌వైజర్ చంద్రకళ అన్నారు. బుధవారం మండలంలోని తుర్కవడ్‌గాం రాజారాంతండా, దెగుల్‌వాడీలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయలు, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కిషన్
అంశం : రెవెన్యూ సర్వే
తహసీల్దార్, మనూరు

ప్రశ్న: నాగల్‌గిద్ద మండలంలో రెవెన్యూ సర్వే ఎలా సాగుతుంది?
జవాబు: సంతృప్తికంగా సాగుతోంది. ఉదయమే అధికారులు గ్రామాలకు వెళ్లి రైతల నుంచి వివరాలను సేకరిస్తున్నారు.
ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తిచేశారు.
జవాబు: మండలంలోని 21 రెవెన్యూ గ్రామాలు ఉండగా, ఇప్పటివరకు రెండు విడుతల్లో చేపట్టిన సర్వే 11 గ్రామాల్లో పూర్తయింది. ప్రస్తుతం మూడో విడత సర్వే అయిదు గ్రామాల్లో కొనసాగుతుంది.
ప్రశ్న: రెండు విడుతల్లో ఎన్ని సమస్యలు గుర్తించారు. వాటిలో ఎన్నింటిని పరిష్కరించారు?
జవాబు: రెండు విడతలల్లో 565కి పైగా సమస్యలను గుర్తించి పరిష్కరించాం.
ప్రశ్న: తండాల్లో సర్వే ఎలా జరుగుతుంది?
జవాబు: తండాల్లో సైతం సర్వే ముమ్మరంగా నిర్వహిస్తున్నాం. వలస వెళ్లిన వారి వివరాలు అందుబాటులో ఉంటే సేకరిస్తున్నాం. సర్వే పూర్తయ్యే నాటికి వలస వారి సమాచారం రాకుంటే డోర్‌లాక్ అని నమోదు చేస్తాం.
ప్రశ్న: మూడో విడుత సర్వే ఎప్పటివరకు పూర్తిచేస్తారు?
జవాబు: మూడో విడుత సర్వేకు సంబందించి అయిదు గ్రామాలను ఎంపిక చేశాం. ఈ నెల చివరి వరకు పూర్తిచేస్తాం. దీంతో మండలంలో మొత్తం 16 గ్రామాల్లో సర్వే పూర్తవుతుంది.
-మనూరు(నారాయణఖేడ్)

హలో సాక్షి..

పటాన్‌చెరు : 9550408956
పటాన్‌చెరుటౌన్: 7207725678
జిన్నారం: 9966540811
రామచంద్రాపురం: 9348222999

సాక్షి సంగారెడ్డి
మన పటాన్‌చెరు
గురువారం I ఆగస్టు I 24 I 2017

కోరికలు తీర్చే సిద్ధి గణపతి

- నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న గణేశ్ ఆలయాలు
- దినదినాభివృద్ధి చెందుతున్న గణేశ్‌గడ్డ

పటాన్‌చెరు టౌన్ : నవరాత్రి ఉత్సవాలకు మండల పరిధిలోని రుద్రారం గణేష్‌గడ్డలో ఉన్న సిద్ధి గణపతి, బీరంగూడలోని శ్రీలక్ష్మిగణపతి, పట్టణంలోని గణపతి దేవాలయాలు ఈ నెల 25 నుంచి జరగనున్న నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. పదకొండు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.మొదటి రోజున ఉదయం పంచామృతాభిషేకం, మహాగణపతి పూజ, గణపతి యాగం ప్రారంభం, ప్రదోషపూజ, గణపతి వ్రతకల్పం, పల్లకి సేవ ఉంటాయి. సెప్టెంబర్ 4వ తేదీ వరకు ప్రతి రోజు అభిషేకం, గణపతి హోమం, ప్రదోషపూ, పల్లకి సేవ, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయి. 5 న అభిషేకం, మహాగణాధిపతి సహస్ర దుర్వా సహిత హోమం, బలి పూర్ణాహుతి, రుత్విక్ సన్మానం కోలాటం భజన కార్యక్రమాలు సాయంత్రం ప్రసాద లడ్డు వేలం, రథోత్సవ సేవ, నిమజ్జన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కాగా భక్తులకోరికలు తీర్చుస్తూ దినదినాభివృద్ధి గణేష్‌గడ్డ సిద్ధిగణపతి దేవస్థానం. నాలుగొందల ఏళ్ల చరిత్ర గల ఈ దేవాలయం ఎంతో మహిమ గలదని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రతీ మంగళ, ఆదివారాల్లో ప్రత్యేక పూజలతో వేలాది మంది భక్తులు మొక్కులను తీర్చుకుంటారు. దేవాలయంలో 108 ప్రదక్షణలు, 11 వారాలు ఈ వ్రతం చేయాల్సి ఉంటుంది. ఈ వ్రతం వల్ల విద్యార్థులు చదువులో రాణిస్తారు. ఉద్యోగం లేని వారు ఉద్యోగాన్ని పొందుతారు. దీర్ఘకాల రోగాలతో బాధపడుతున్న వారికి ఆరోగ్యం బాగు పడుతుంది. ఇంట్లో అశాంతి, గ్రహ దోషాలు నివారించ బడుతాయి. మంగళ, ఆదివారాలు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. అలాగే ఆలయంలో భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది.


ఆలయంలో కొలువైన సిద్ధి గణపతి

ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం



పదకొండు రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిసాం. రోజు నిత్యాన్నదానం కొనసాగుతోంది. ఉత్సవాలను జయప్రదం చేసేందుకు భక్తులు సహకరించాలి.

–రమేష్, ఆలయ కమిటీ చైర్మన్


పట్టణంలోని మార్కెట్‌కు వెళ్లే దారిలో బాలుర ఉన్నత పాఠశాల ముందు పైపులైన్ కోసం తీసిన గుంతను సరిగా పూడ్చకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. బుధవారం ఓ ఆటో గుంతలో కూరుకుపోయింది. -పటాన్‌చెరుటౌన్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

న్యూస్ బాక్స్

ఆలయ హుండీ లెక్కింపు



పటాన్‌చెరు టౌన్ : మండల పరిధిలోని రుద్రరం గ్రామంలోని గణేష్ గడ్డ దేవాలయం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు.మొత్తం 45 రోజుల హుండీ ఆదాయాన్ని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ , ఈఓ ఉదయ్ భాస్కర్, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డమీది రమేష్, కమిటీ సభ్యులు లెక్కించారు. రూ. 4,45,855 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

ట్రిపుల్ తలాక్ రద్దు నిర్ణయం చారిత్రాత్మకం

జిన్నారం(పటాన్‌చెరు):ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసేలా సుప్రీంకోర్టు తీర్పు నివ్వటం చారిత్రాత్మకమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దెరాజు అన్నారు. బుధవార గుమ్మడిదలలో బీజేపీ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలతో కలిసి పార్టీ నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడారు. సుప్రీంకోర్టు ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసే విధంగా తీర్పునివ్వటం సంతోషంగా ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రధానకార్యదర్శి వీరారెడ్డి, నాయకులు యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కళాశాల ఫ్రెషర్స్‌డే

పటాన్‌చెరు: పట్టణంలోని అర్యభట్ట కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ సి.అంజిరెడ్డి, ట్రస్ట్ ప్రెసిడెంట్ గోదావరి అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు నిర్వహించిన కళా ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిథిల భవనాలు కూల్చివేత

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని సరాయి చౌరస్తా వద్ద శిథిలావస్థకు చేసుకున్న భవనాలను బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారి భువనేశ్వరి ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో కూల్చివేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు

జిన్నారం(పటాన్‌చెరు):గ్రామంలో బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు కానుకుంట ఉపసర్పంచ్ భార్గవచారి తెలిపారు. బుధవారం గ్రామంలోని పెంటన్‌కుంటలో మిషన్‌కాకతీయ కార్యక్రమంలో భాగంగా మెట్లు నిర్మించే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నాయకులు వెంకటేశ్, వెంకటేశ్‌గౌడ్, పద్మారెడ్డి, విశాల్‌గౌడ్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ హయాంలోనే దేశం అభివృద్ధి


లక్ష్మణ్‌తో గోదావరిఅంజిరెడ్డి తదితరులు

రామచంద్రాపురం (పటాన్‌చెరు):మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.గోదావరిఅంజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మైనార్టీ కార్యకర్తలు నగరంలోని బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్‌ను కలిశా రు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో గోదావరిఅంజిరెడ్డి మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. దేశంలో బీజేపీ శక్తివంతంగా తయారైందన్నారు. దీనిని ఓర్వలేక ఇతర పార్టీ నేతలు బీజేపీని మతతత్వ పార్టీ అని ప్రచారం చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం బీజేపీ ప్రభుత్వం ఎంతోకృషి చేస్తుందన్నారు. దేశంలో ఎప్పుడు జరగని అభివృద్ధి బీజేపీ హయంలో జరుగుతుందన్నారు. త్రిబుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పు ను స్వాగతిస్తూ తమ పార్టీ అధినేతను కలిశామన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు):స్థానిక కార్పొరేటర్ తొంట అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను వాడాలని కోరారు.



వెండితెర



లై:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక:
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

జయ జానకి నాయక:
సంగీత(రామచంద్రాపురం)

ఫిదా:
జ్యోతి 70ఎం.ఎం.

జయ జానకి నాయక:
జ్యోతి(బొల్లారం)



మట్టి విగ్రహాలపై అవగాహన

పట్టణానికి చెందిన డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం అమీన్‌పూర్ మండలంలో మట్టి విగ్రహాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రజలకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసే వినాయక విగ్రహాలను అమీన్‌పూర్ చెరువులో నిమజ్జనం చేయొద్దని సూచించారు. -పటాన్‌చెరుటౌన్

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం (పటాన్‌చెరు):ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంచలంచెలుగా నెరవేర్చడంలో తాము ముందున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తెల్లాపూర్ పంచాయతీ పరిధిలోని తెల్లాపూర్, ఇందిరానగర్, విద్యుత్‌నగర్‌లో సుమారు రూ. 3 కోట్లతో నిర్మిస్తున్న ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు వారు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గడప గడపకు నల్లా కనెక్షన్ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అందులో బాగంగా వాటర్ గ్రిడ్‌ల కింద భారీ ఓవర్ హెడ్‌ల ట్యాంకుల నిర్మాణం, మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి తాగునీటి సరఫరా పైపులను వేస్తున్నామన్నారు. ప్రధానంగా రామచంద్రాపురంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదన్నారు. ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రామచంద్రాపురం మండలంలో ఇప్పటికే మూడు ప్రాంతాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం పూర్తి కావస్తున్నాయని తెలిపారు. రానున్న ఏడాది లోప పట్టణం, మండలంలో పూర్తి స్థాయిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కానుందని వివరించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. హైదరాబాద్ మహానగరాన్ని సీఎం కేసీఆర్ దేశంలోనే ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మల్లెపల్లిసోమిరెడ్డి, ఎంపీపీ యాదగిరియాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు రాములు గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పనాగేశ్‌యాదవ్, గ్రామ ఉప సర్పంచ్ దేవేందర్‌యాదవ్, వార్డు సభ్యులు బాబ్జి, శ్రీపాల్‌రెడ్డి, తూర్పు శ్రీను, విష్ణు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు సాగర్, చెన్నారెడ్డి, రాజ్‌కోటి తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కిష్టారెడ్డిపేట రోడ్డు బాగుచేయాలి

పటాన్‌చెరు:అమీన్‌పూర్ మండలం పరిధిలోని బీరంగూడ -కిష్టారెడ్డిపేట రోడ్డును బాగు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యేలు నందీశ్వర్‌గౌడ్, కె.సత్యనారాయణలు పాల్గొన్నారు. బీరంగూడ కమాన్ బీజేపీ నాయకులు సమావేశమై కార్యకర్తలతో కలిసి కిష్టారెడ్డిపేట ఓఆర్ఆర్ జంక్షన్ వరకు పాదయాత్ర నిర్వహించారు. మధ్యలో బీరంగూడ కమ్యూనిటీ హాల్ వద్ద తహసీల్దార్ వైఎన్.గిరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో రోడ్ల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బీరంగూడ కమాన్ నుంచి కిష్టారెడ్డిపేట వరకున్న రోడ్డును విస్తరించాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఓఆర్‌కు జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న బీరంగూడ కమాన్- కిష్టారెడ్డిపేట రోడ్డును వెంటనే అభివృద్ధి చేయాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు చెప్పారు. బీజేపీ నాయకులు సి.గోదావరి అంజిరెడ్డి, సి.అంజిరెడ్డి, అదెల్లి రవిందర్, సందెల్ల అంజనేయులు, ఈర్ల రాజు, నరేందర్‌రెడ్డి, కల్లు నర్సింలుగౌడ్,ఏ.సహాదేవ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌గుప్త పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

న్యూస్ బాక్స్

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

పటాన్‌చెరు టౌన్ : కుల మతాలకతీతంగా ఎవరికీ ఇబ్బందులు కలగకుండా శాంతి యుత వాతావరణలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అమీన్‌పూర్ సీఐ రామ్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక బాలాజీ హల్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్ఐ లాలు నాయక్, పోలీసు సిబ్బంది, నిర్వహకులు పాల్గొన్నారు.

బాలుడి మృతికి కారకుడైన వ్యక్తి రిమాండ్



నిందితుడిని చూపుతున్న సీఐ సతీష్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): ఈ నెల 20 న బొల్లారంలో మద్యం సేవించి కారు నడిపి 18 నెలల బాలుడు శ్రీపతి ఆశ్విన్ మృతికి కారకుడైన డ్రైవర్ గడ్డమీది రాములును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు బుధవారం బొల్లారం సీఐ సతీష్‌రెడ్డి తెలిపారు. నిందితుడు మద్యం సేవించి మైకంలో అతి వేగంగా కారును నిర్లక్ష్యంగా రివర్స్‌లో నడిపి బాలుడి మృతికి కారణమయ్యా డు. దీంతో డ్రైవర్ రాములును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

డీజేలకు అనుమతి లేదు

జిన్నారం(పటాన్‌చెరు):వినాయకుడి ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, ఉపయోగిస్తే క్రిమినల్ చర్యలు చేపడుతామని సీఐ వెంకటేశ్ హెచ్చరించారు. బుధవారం గుమ్మడిదలలోని శ్రీరామా ఫంక్షన్ హాలులో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

వినాయక మండపం ప్రారంభం

పటాన్‌చెరు:వర్తక సంఘం వినాయక మండపాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కొత్త మార్కెట్ యార్డులో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బురుగడ్డ పుష్పనాగేశ్,ఎంపీపీ యాదగిరి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు రాములు యాదవ్, ఏఎంసీ డైరెక్టర్‌లు వంజరి అశోక్, నాయకులు అప్జల్, షకీల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు) : డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీజేపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయసముద్రం చెరువును అభివృద్ధి పర్చడం లేదని బీజేపీ నాయకులు విమర్శలు చేయడం సరైందికాదన్నారు. గెలిచిన ఏడాదిన్నర కాలంలో రాయసముద్రం చెరువు చుట్టూ రూ. 1.5 కోట్లతో వాకింగ్ ట్రాక్, కల్వర్టు, మరుగుదొడ్లను నిర్మించామన్నారు. రూ. 40 లక్షలతో ఫెన్సింగ్ వేశామన్నారు. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయని తెలిపారు. వార్డు సభ్యులు శ్రీపతిరవీందర్, నరేందర్‌రెడ్డి, మాధవి, రాధిక, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు పరమేశ్, నాయకులు నవీన్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

భూమిని కబ్జా చేశారంటూ దీక్ష

జిన్నారం(పటాన్‌చెరు): మంగంపేటలో గ్రామ కంఠం భూమిని కబ్జా చేసి ప్రహరీ నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచ్ జయప్రకాశ్ బుధవారం ఒకరోజు నిరహారదీక్షను చేపట్టారు. పంచాయతీకి సంబంధించి ఎలాంటి అనుమతులు లేకుండా కల్లు దుకాణానికి చెందిన వ్యక్తులు ప్రహరీ నిర్మించారని, అక్రమ నిర్మాణానికి సర్పంచ్ సహకరించడం సరైంది కాదని జయప్రకాశ్ అన్నారు.

ఇంటర్వ్యూ




అంశం: నవరాత్రి ఉత్సవాలు
అశోక్
ట్రాన్స్‌కో ఏఈ



ప్రశ్న: గణపతి నవరాత్రోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారా?
జవాబు:ఉత్సవాలకు విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నాం.
ప్రశ్న: మండపాలు ఏర్పాటు చేసేవారు విద్యుత్ కనెక్షన్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి ?
జవాబు: గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారు ట్రాన్స్‌కో కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మండపాల పేరును ముంద్రించిన లెటర్ హెడ్‌పై అప్లికేషన్ ఇవ్వాలి.
ప్రశ్న: మండపాలకు ఎంత ఫీజు నిర్ణయించారు ?
జవాబు:మండపాల నిర్వాహకుల వినియోగం ఆధారంగా తాత్కాలిక విద్యుత్ సరఫరాకు సంబంధించి 250 వాట్ల విద్యుత్ వినియోగానికి రూ.500, 250-500 వాట్ల విద్యుత్ వినియోగానికి రూ.వెయ్యి, 500 వాట్లకు పై బడి వినియోగం ఉంటే రూ.1500 చెల్లించాలి.
ప్రశ్న: సబ్ స్టేషన్ పరిధిలో ఎన్ని మండపాలు ఏర్పాటు చేసే ఆవకాశం ఉంది?
జవాబు: 60 మండపాలు ఏర్పాటు చేసే ఆవకాశం ఉంది.
ప్రశ్న: అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ వినియోగిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారు ?
జవాబు: మండప అధ్యక్షుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.అవసరమైన కేసు నమోదు చేస్తాం.

-పటాన్‌చెరు టౌన్





మండల పరిధిలోని ఆత్మకూరులో విద్యుత్ స్తంభాలకు ఆన్ ఆఫ్ స్విచ్చులు లేకపోవడంతో పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి.దీంతో భారీగా విద్యుత్ వృథా అవుతూ ప్రజలపై భారం పడుతుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని స్తంభాలకు ఆన్ ఆఫ్ స్విచ్చులు ఏర్పాటు చేయాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

చవితి ఉత్సవాలకు సిద్ధం







సదాశివపేట: అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణపతి ప్రతిమలు, విగ్రహాలను కొనుగోలు చేస్తున్న దృశ్యం, హత్నూర: దౌల్తాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న మండపం

సదాశివపేట: వినాయక చవితి పండుగన్నా.. విగ్రహాల ఏర్పాటన్నా.. నిమజ్జనమన్నా యువకులకు ఎక్కడలేని ఉత్సాహం వస్తోంది. ఈనెల 25న వినాయక చవితి సందర్భంగా గణపతి నవరాత్రుల్లకు ఇప్పటికే ఉత్సవ కమిటీలు సిద్ధమయ్యాయి. అందుకు తగిన ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. ఇప్పటికే గణనాథులను తాత్కాలిక మండపాల్లో ఉంచారు. పట్టణ పరిధిలోని వివిధ కాలనీలు, గల్లీలు, వాడ వాడల్లో దాదాపు 80 బాల వినాయకులు, 66 గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. పట్టణంలో ఇప్పటి వరకు శాస్త్రి రోడ్డులోని శ్రీరాఘవేంద్రయూత్, ఆత్మకూర్ బేస్‌లోని నవసమాజ్ యూత్ ఆసోసియేషన్‌ల అధ్వర్యంలో 15 అడుగుల భారీ వినాయక విగ్రహాలను తీసుకువచ్చి మండపాల్లో ఉంచారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాలను నుంచి సదాశివపేటకు తీసుకువచ్చి వినాయక విగ్రహాలను వ్యాపారులు అమ్మకానికి పెట్టారు.రూ. రెండు వేలు మొదలుకొని పది వేల వరకు అందుబాటులో ఉంటాయి. వివిధ రూపాల్లో చూడచక్కటి రూపాల్లో వినాయక విగ్రహాలను వ్యాపారులు విక్రయానికి మార్కెట్‌లో ఉంచారు.

ముమ్మరంగా మండపాల ఏర్పాట్లు

హత్నూర(సంగారెడ్డి):వినాయక చవితి సందర్భంగా మండలంలో వినాయక విగ్రహాలను మండపాల్లో ఉంచేందుకు ఆయా గ్రామాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. హత్నూర, దౌల్తాబాద్, కాసాల, సిరిపుర, చింతల్‌చెరువు, బోర్పట్ల, గుండ్లమాచునూర్ తోపాటు అన్ని గ్రామాల్లో సుమారు వంద విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. తొమ్మిది రోజులపాటు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించనున్నారు.

21 అడుగుల మట్టి మహా గణపతి

సంగారెడ్డి టౌన్ : పట్టణంలోని గంజిమైదాన్ వద్ద శ్రీవివేకానంద యువజన సంఘం వేదికగా స్థానిక మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో 21 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ప్రతిష్ఠ చేయనున్నట్లు యువజన సంఘం సభ్యుడు సుదీప్ తెలిపారు. ఈ మహా విగ్రహాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే వేదిక వద్ద కళాకారులు తయారు చేస్తారు.



సంగారెడ్డి టౌన్: మట్టి గణపతి

న్యూస్ బాక్స్

'డబుల్' ఇళ్ల కోసం 38 దరఖాస్తులు



గ్రామసభలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

హత్నూర(సంగారెడ్డి):మండలంలోని గుండ్లమాచునూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం గ్రామసభను గురువారం నిర్వహించగా 38 దరఖాస్తులు వచ్చినట్లు వీఆర్‌ఓలు సిద్దిరాంరెడ్డి, కిషన్‌లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులు పరిశీలించి విచారణ చేసి ఇళ్ల మంజూరుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

జంగమయ్యగుట్టలో విశేష పూజలు



సదాశివపేట: శివభక్తులందరు నిత్యం శివనామ స్మరణ చేయడం చాలా మంచి శుభపరిణామమని మల్కెడ్ శ్రీ గురుగంగాధర శివాచార్య మహస్వామి పేర్కొన్నారు, శ్రావణమాస అనుష్టాన సందర్భంగా బుధవారం మండల పరిధిలోని జంగమయ్యగుట్ట కోటిలింగేశ్వర మందిరంలో 101 వీరశైవ మహేశ్వరులకు ఇష్టలింగాలు, లింగపుకాలయలు(వెండివి) స్వామీజీ బహుకరించారు, ఉదయం శ్రీ ఇష్టలింగపూజ, షటస్థల ధ్వజారోహణం, మహా పాదపూజ రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, గురుమత పరంపర విశేషపూజలు నిర్వహించారు, కార్యక్రమంలో శివయోగి శివాచార్యస్వామి, వీరశైవ శివభక్తులు పాల్గొన్నారు,

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ

సంగారెడ్డి క్రైం:జిల్లాలో వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, క్లస్టర్ కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్మికుల పొట్టగొట్టి పెట్టుబడిదారుల కొమ్ము కాస్తుందని విమర్శించారు. పెట్టుబడిదారులకు సబ్సిడీని నిధులు ఇస్తూ కేసీఆర్ కార్మికుల సంక్షేమం ఆలోచించడం లేదన్నారు. కాల పరిమితి ముగిసిన జివోలు 52 రంగాల్లో సవరించడం లేదన్నారు. ఐదేళ్లకొకసారి జీవోలను సవరించి కొత్తవి తేవాలని కేసీఆర్ ఆలోచించడం లేదన్నారు. కనీస వేతనాల సలహా మండలి తీర్మానం చేసి ముఖ్యమంత్రి వద్దకు ఫైల్ పంపి రెండేళ్లు పూర్తి అవుతున్న ఫైల్‌పై సంతకం చేయడం లేదని ఆరోపించారు ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. ఈ నెల 24 సమస్యలపై సంగారెడ్డిలో కేవల్ కిషన్ భవన్‌లో జరిగే సమావేశానికి పెద్ద ఎత్తున కార్మికులకు తరలిరావాలని సూచించారు. సీఐటీయూ నాయకులున్నారు.

వేతనాలు చెల్లించాలి

సంగారెడ్డి టౌన్ : మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి యాదవరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ హనుమంత్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. యాదవరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు , అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికులకు జీతాలు ప్రతినెల అందడం లేదన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతినెల 7లోపు జీతాలు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతమని హెచ్చరించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సమస్యను పరిష్కరిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్‌పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

లోకల్ వాయిస్

మరమ్మతులు చేయాలి



సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని సిద్దాపూర్ కాలనీకి వెళ్లే బీటీ రోడ్డు రెండు సంవత్సరాల నుంచి గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నం. పట్టణంలోని నాగేశ్వర్ కాలనీ నుంచి బగిలికర్ కమలబాయి వెంచర్ వరకు గల రోడ్డు అడుగడుగునా గుంతలు ఏర్పడినందు వల్ల వాహనదారులు పాదచారులకు తిప్పలు తప్పడం లేదు. ప్రజాప్రతినిధులు అధికారులకు తెలిసినప్పటికి రోడ్డుకు మరమ్మతులు చేయించడం లేదు. అధికారులు స్పందించాలి.

–నాగరాజు, సదాశివపేట

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

నిన్ను కోరి: సితార

జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

సదాశివపేట: సెప్టెంబర్ 19న నిర్వహించ నున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెను కార్మికులందరు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి, సాయిలు పిలుపు నిచ్చారు, బుధవారం పట్టణంలోని సీఐటీ యూ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు, ఆయన మా ట్లాడుతూ కాలపరిమితి ముగిసిన జీఓలను వెంటనే సవరించి కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అనిల్, నాగభూషణం, కృష్ణ, మల్లేశం, ప్రవీణ్, వీరన్న, విజయ్, సంతోష్, శేఖర్, శ్రీశైలం, రమేష్‌గౌడ్, అశోక్, సంజీవులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

సంగారెడ్డి రూరల్ : నవరాత్రోత్సవాల్లో మట్టి ప్రతిమలనే పూజిస్తే పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లదని సర్పంచ్ వనజా జనార్ధన్ తెలిపారు. మండల పరిధిలోని కలబ్‌గూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం తయారు చేసిన మట్టి విగ్రహాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ లాంటి రసాయనాలు, రంగులతో తయారు చేస్తున్న విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ పత్రం అందజేత

సదాశివపేట: ముఖ్యమంత్రి సహాయనిధిని లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు, బుధవారం సదాశివపేటలో సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారురాలు మర్తమ్మకు ముందస్తు వైద్యచికిత్సల నిమిత్తం లక్ష రూపాయల ఎల్‌ఓసీ మంజూరు పత్రం అందజేశారు. జిల్లా గ్రంథాయల సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, గణపతి షుగర్ సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి తదితరులున్నారు.

ఎప్పుడు కూలుతుందో?



రాంనగర్ పరిధిలోని ఓ ఇంటి మొదటి అంతస్తుపై రాగిచెట్టు పెరిగి పక్కన ఉన్న నివాసాలపై పడేలా ఉంది. కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గోడలు పెచ్చులూడి చెట్టు కింద పడేలా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

-సంగారెడ్డి టౌన్

కొనసాగుతున్న స్కూల్ గేమ్స్



కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు



సదాశివపేట: పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సంగారెడ్డి రూరల్:కంది మండల పరిధిలోని ఇంద్రకరణ్ జడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో 63వ స్కూల్స్ గేమ్స్ కొనసాగుతున్నాయి. బుధవారం వివిధ క్రీడల్లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ గేమ్స్‌ను మండల స్థాయి ఎంపిక కోసం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వెంకట్‌నర్సింలు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాల్లో అండర్–14, 17 విభాగాల్లో నిర్వహించి గెలుపొందిన జట్ల నుంచి మండలస్థాయికి క్రీడకారులను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంగారెడ్డిలో..

సంగారెడ్డి మండలంలోని విద్యార్థులకు సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో స్కూల్స్ గేమ్స్ నిర్వహిస్తున్నారు.స్కూల్ గేమ్స్‌లో భాగంగా బుధవారం విద్యార్థినులకు కబడ్డి, ఖో–ఖో క్రీడాల పోటీలు జరిగాయి. అండర్–14, 17 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండల స్థాయి జట్టుకు ఎంపిక చేస్తున్నట్లు ఎంఈఓ వెంకట్ నర్సింలు తెలిపారు.

క్రీడలకు ప్రాధాన్యత

సదాశివపేట: ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తుందని, క్రీడాకారులు ప్రతిభ చాటి పతకాలు సాధించాలని ఎంఈఓ అంజయ్య సూచించారు, బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మండల స్థాయిలో పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. 45 మందిని మండల స్థాయి క్రీడాకారిణులుగా ఎంపిక చేశారు.

జిల్లా జట్ల ఎంపిక

కొండాపూర్(సంగారెడ్డి):ఈ నెల 28 నుండి 30వ వరకు స్కూల్ గేమ్స్‌లో భాగంగా అండర్–14, 17 బాలబాలికల జిల్లా జట్లను ఎంపిక చేస్తామని బుధవారం స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. 28న వాలీబాల్, 29న ఖోఖ, 30న కబడ్డీ జట్లను ఎంపిక చేస్తామన్నారు.సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీల్లో మండల స్థాయిలో ఎంపిక చేసిన జట్లు పాల్గొంటాయన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

సదాశివపేట: తెలంగాణలో 2019లో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోవూరి సంగమేశ్వర్ పిలుపునిచ్చారు, బుధవారం పట్టణంలోని శ్రీ శంభులింగేశ్వర మందిరంలో పట్టణ బీజేవైఎం కార్యవర్గ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువకులందరు బీజేవైఎంలో చేరి పని చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శ్రమించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జి హనుమంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్‌రావు, జిల్లా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

సదాశివపేట: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.ఈ నెల 29, 30న తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె కరపత్రం విడుదల చేశారు. ప్రవీణ్‌కుమార్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌లు మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీలో రెండు సార్లు కార్మికులకు వేతనాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లోని మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఎందుకు పెంచడంలేదని ఆయన ప్రశ్నించారు.

Zone Guide

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

సంగారెడ్డి టౌన్:పురపాలక సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని హెచ్‌ఎండీఏ ద్వారా సంగారెడ్డికి అందజేసిన రెండు వేల మట్టి విగ్రహాలను గురువారం ఉదయం 11.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు చైర్‌పర్సన్ విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోపాటు కౌన్సిల్ సభ్యులు ఈ కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

కొనసాగుతున్న సెర్ప్ సిబ్బంది దీక్షలు

సంగారెడ్డి క్రైం:ఆపరేటర్లు, అకౌంటెంట్ల, అటెండర్ల సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న రిలే దీక్షలు బుధవారానికి ఎనిమిదో రోజుకి చేరాయి. పట్టణంలోని కలెక్టరేట్ వద్ద జిల్లాలో పని చేస్తున్న సెర్ప్ మండలస్థాయి ఉద్యోగులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ మండల స్థాయి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ తాము చేస్తున్న దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

మట్టి విగ్రహాల తయారీ



కొండాపూర్(సంగారెడ్డి):ప్లాస్టర్ అఫ్ ప్యారిస్తో వినాయకులను తయారు చేయటం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, ప్రజల ఆరోగ్యానికి హానికరం అని సంగారెడ్డి జైలు మ్యూజియం వద్ద గల గవర్నమెంట్ న్యూ హైస్కూల్ విద్యార్థులు మట్టితో ప్రతిమలను తయారు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ ఆద్వర్యంలో దాదాపు ఇరవై మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: గణేష్ మండపాలు



రామకృష్ణారెడ్డి
పట్టణ సీఐ

ప్రశ్న: వినాయక మండపాలకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

జవాబు: ఇప్పటి వరకు సుమారు 40 వరకు దరఖాస్తులు వచ్చాయి. గతేడాది 204 మండపాలకు అనుమతి ఇచ్చాం

ప్రశ్న: మండపాల ఏర్పాటుకు మీరిస్తున్న సూచనలు ఏమిటీ?

జవాబు: గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే విషయంలో నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు సూచించాం.మండపాల వద్ద దుస్తులతో డెకరేషన్ చేయడం వల్ల దీపం పెట్టిన సమయంలో ఆకస్మాత్తుగా మంటలు ఎగసిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

ప్రశ్న: మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చెయొచ్చా ?

జవాబు: మండపాల వద్ద డీజేలను పూర్తిగా నిషేధించాం. ఎవరైన కావాల్సి డీజేను కాని, పెద్దగా శబ్దం వచ్చే పరికరాలను ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటాం

ప్రశ్న: గణేష్ మండపాల నిర్వాహకులకు మీరిచ్చే సలహాలు ఏమిటీ ?

జవాబు:గణేష్ మండపాల నిర్వాహకులు రాత్రి 10 గంటల వరకు అన్ని కార్యక్రమాలను ముగించుకోవాలి. మండపం వద్ద నిర్వాహకులు రాత్రి సమయంలో నిద్రించాలి. భక్తి పారవశ్యమైన పాటలనే ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పెట్టుకోవాలి. శాంతియుతంగా కార్యక్రమాలను నిర్వహించుకోవాలి.

–సంగారెడ్డి క్రైం